# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 63 గురువారం 20 ఏప్రిల్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




# చైనాను అధిగమించిన భారత్ జనాభా

## 30 లక్షలు అధికం- ఐరాస గణాంకాలు

**ప్రజా తపన , న్యూఢిల్లీ :**

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించింది. చైనాను అధిగమించిన భారత్‌లో ప్రస్తుతం 29 లక్షల మంది అధికంగా ఉన్నారని ఐక్యరాజ్యసమితి గణాంకాలు వెల్లడించాయి. స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్, 2023 పేరుతో ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ నివేదికను విడుదల చేసింది. దీనిప్రకారం భారత్‌లో 142.86 కోట్ల మంది జనాభా ఉన్నారని అందులో పేర్కొన్నది. చైనా జనాభా 142.57 కోట్ల మంది అని తెలిపింది. 340 మిలియన్లతో అమెరికా మూడో స్థానంలో ఉందని వెల్లడించింది. అయితే చైనాను భారత్ ఎప్పుడు అధిగమించిందనే విషయాన్ని స్పష్టం చేయలేదు. 2023 ఫిబ్రవరి నాటికి అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం ఈ నివేదికను రూపొందించినట్లు తెలుస్తున్నది .ప్రపంచ జనాభాలో (804.5 కోట్లు) మూడింటా ఒక వంతు ఈ రెండు దేశాల్లోనే ఉన్నదని పేర్కొన్నది. అయితే చైనా జనాభా గతేడాది పీక్‌కు చేరిందని, అప్పటి నుంచి తగ్గుతూ వచ్చిందని, ఇండియా జనాభా మాత్రం పెరుగుతోందని వెల్లడించింది. గత ఆరు దశాబ్దాలో తొలిసారిగా 2022లో చైనా జనాభాలో తగ్గుదల నమోదైంది. అయితే 2011 నుంచి భారతదేశ జనాభా ఏటా సగటున 1.2 శాతం వృద్ధి నమోదవుతున్నదని తెలిపింది. ఇక భారతదేశ జనాభాలో 0 నుంచి 14 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న వారు 25 శాతం ఉన్నారని, 10 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్కులు 18 శాతం, 10 నుంచి 24 ఏండ్ల మధ్య వయస్కులు 26 శాతం ఉన్నారని డేటా వెల్లడించింది. ఇండియాలో 15 నుంచి 64 ఏండ్ల వయసు మధ్య ఉన్న వారు 68 శాతం మంది ఉన్నారని, 65 సంవత్సరాలకు పైబడిన వారు జనాభాలో 7 శాతంగా ఉన్నారని పేర్కొన్నది.

# మీ బిడ్డకు మీరే సైనికులుగా కదలండి


**ప్రజా తపన ,సంతబొమ్మాళి**



ప్రాంతాల మధ్య వైషమ్యాలు పోవాలనే అని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నానని, ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నదే తన తపన అని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే.. మీ బిడ్డకు మీరే తోడుగా నిలవండి. మీ బిడ్డకు మీరే సైనికులుగా కదలండి అంటూ సీఎం వైయస్ జగన్ పిలుపునిచ్చారు. మీ బిడ్డ ఒక్కడే ఒకవైపు ఉన్నాడు. అంతా ఏకమై నాతో చీకటి యుద్ధం చేస్తున్నారు. ఈ యుద్ధంలో నా ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం మీరే.. దేవుని దయ.. మీ చల్లని ఆశీస్సులే కోరుకున్నా. తోడేళ్లనీ ఏకమైనా నాకేమీ భయం లేదని సీఎం వైయస్ జగన్ అన్నారు. ఈ సెప్టెంబర్ నుంచి విశాఖలోనే ఉంటానని సీఎం వెల్లడించారు. రాష్ట్రంలో అందరికీ ఆమోదయోగ్య నగరం విశాఖ అని సీఎం చెప్పారు. రాష్ట్రంలో పెత్తందార్లు, పేదల పక్షాన నిలబడిన నాకు మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకే అబద్ధాన్ని పదేపదే చెబుతున్నారు. వాళ్లలా అబద్ధాలు చెప్పే అలవాటు నాకు లేదన్నారు. మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ నిర్మాణం, నౌపడ వద్ద పోర్టు నిర్వాసిత కాలనీకి సీఎంవైయస్ జగన్ శంకుస్థాపన చేశారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్ సహా హిర మండలం వంశధార లిఫ్ట్ లిరిగేషన్ ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మాట్లాడారు.

వచ్చే సెప్టెంబరు నెల నుంచి తన కుటుంబం విశాఖపట్నానికి తరలి వెళున్నట్లుగా సీఎం జగన్ ప్రకటించారు. మూలపేట పోర్టు


(మిగతా 2లో)

# పైరసీకి చెక్

## సినిమాటోగ్రఫీ సవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

సినిమా పైరసీని అరికట్టే దిశగా కేంద్రం కీలక ముందడుగు వేసింది. ఇంటర్నెట్‌లో పైరేటెడ్ కంటెంట్‌ను అడ్డుకొనేందుకు కొత్తగా సినిమాటోగ్రఫీ (సవరణ) బిల్లు 2023ను తీసుకురాలని కేంద్రం నిర్ణయించింది. దీనికి కేంద్ర కేబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రధాని నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్


(మిగతా 2లో)


# అజిత్ వర్గం బీజేపీతో చేతులు కలిపితే కూటమి నుంచి వైదొలగుతాం- శివసేన

**ప్రజా తపన ,ముంబై :**



నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ లో అజిత్ పవార్ సృష్టిస్తున్న ప్రకంపనల ప్రభావం బీజేపీ-శివసేన కూటమిని తాకుతోంది. అజిత్ పవార్ వర్గం బీజేపీతో చేతులు కలిపితే, తాము కూటమి నుంచి వైదొలగుతామని శివసేన హెచ్చరించింది. ఎన్‌సీపీ నమ్మకద్రోహానికి పెట్టింది పేరు అని దుయ్యబట్టింది. అజిత్ పవార్ వర్గం నేరుగా బీజేపీ తో జట్టు కట్టకపోవచ్చునని భావిస్తున్నట్లు తెలిపింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన అధికార ప్రతినిధి సంజయ్ సిర్సత్ ముంబైలో మీడియాతో మాట్లాడుతూ, నమ్మక ద్రోహం చేసే పార్టీ ఎన్‌సీపీ అని చెప్పారు. అధికారంలో ఎన్‌సీపీతో కలిసి ఉండేది లేదన్నారు. ఎన్‌సీపీతో బీజేపీ జట్టుకడితే, మహారాష్ట్ర ప్రజలు ఇష్టపడరని తెలిపారు. కాంగ్రెస్, ఎన్‌సీపీలతో తాము కలిసి ఉండటాన్ని ప్రజలు ఇష్టపడకపోవడం వల్లే తాము ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన నుంచి బయటకు వచ్చామని గుర్తు చేశారు. ఎన్‌సీపీలో తాను ఉండబోనని అజిత్ పవార్ చెప్పలేదని గుర్తు చేశారు. ఇదిలావుండగా, అజిత్ పవార్ వర్గం 2019 నవంబరులో బీజేపీతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా, అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రిగా అప్పట్లో ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఆ ప్రభుత్వం కొద్ది గంటలు మాత్రమే నిలిచింది. ఆ తర్వాత కాంగ్రెస్-శివసేన-ఎన్‌సీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ కూటమిలోని శివసేన నుంచి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో కొందరు ఎమ్మెల్యేలు వేరుపడి, బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. శివసేన నేత ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా, బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఉప ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది. ఎన్‌సీపీకి మహారాష్ట్రలో 53 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో మూడింట రెండొంతుల మంది అజిత్ పవార్ వెంట ఉన్నారనే వార్తలు కొద్ది రోజుల క్రితం హల్‌చల్ చేశాయి. ఈ వార్తలను ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్ కొట్టిపారేశారు.

# జగన్మోహన్ రెడ్డికి డెడ్‌లైన్ దగ్గర పడింది

**ప్రజా తపన ,బద్వేలు, :**



రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా గన్ కల్చర్ గంజాయి కల్చర్ నడుస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు బుధవారం బద్వేల్ లో జరిగిన తెలుగుదేశం పార్టీ బద్వేలు నియోజకవర్గ విస్తృత సమావేశంలో నారా చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అరాచకాలకు కొదవ లేకుండా పోయిందని ఆరోపించారు


(మిగతా 2లో)


# ఐదుగురు పోలీసుల సస్పెన్షన్

**ప్రజా తపన ,ప్రయాగ్‌రాజ్:**

గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్ తోపాటు అతని సోదరుడు అష్రఫ్ అహ్మద్‌ను ముగ్గురు వ్యక్తులు కాల్చిచంపిన విషయం తెలిసిందే. ఆ ఘటన చోటుచేసుకోకుండా నిరోధించడంలో పోలీసులు విఫలమయ్యారనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో దర్యాప్తు జరిపిన యూపీ ప్రభుత్వం.. ఐదుగురు


(మిగతా 2లో)




# మీ బిడ్డకు మీరే సైనికులుగా కదలండి

(మొదటిపేజీ తరువాయి)

శంకుస్థాపన అనంతరం బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. సంచలన ప్రకటన చేశారు. రాష్ట్రంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా తాను తన కాపురాన్ని వచ్చే సెప్టెంబరు నుంచి విశాఖపట్నానికి తరలిస్తున్నట్లుగా చెప్పారు. శ్రీకాకుళం పర్యటనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ కీలక ప్రకటన చేశారు. సంతబొమ్మాళి మండలంలో మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు."ఇవాళ నాలుగు మంచి కార్యక్రమాలు జరుపుకున్నాం. మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్ సహా హిర మండలం వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకున్నాం. నౌపడ వద్ద పోర్టు నిర్వాసిత కాలనీకి శంకుస్థాపన చేసుకున్నాం. ఈ అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకాకుళం జిల్లా ముఖ చిత్రాన్నే మార్చేస్తాయి. ఇకపై మూలపేట అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుంది. మూలపేట, విష్ణు చక్రం మరో ముంబయి, మద్రాస్ కాబోతున్నాయి. 24 నెలల్లో పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అందుకోసం రూ.4,362 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పోర్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగానూ 35 వేల మందికి ఉపాధి లభిస్తుంది. పోర్టు వస్తే.. పోర్టు ఆధారిత పరిశ్రమలు కూడా వస్తాయి కాబట్టి, లక్షల్లో మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. గత ప్రభుత్వాలు మూలపేట పోర్టును పట్టించుకోలేదు. రాష్ట్రంలో ఇప్పటిదాకా నాలుగు పోర్టులు మాత్రమే ఉండగా, మనం అధికారంలోకి వచ్చాక మరో 4 పోర్టులకు శ్రీకారం చుట్టాం. తీరప్రాంత అభివృద్ధికి సంబంధించి గతంలో ఇలాంటి అభివృద్ధి ఎందుకు జరగలేదు?" అని సీఎం జగన్ ప్రశ్నించారు. గంగపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపడానికే ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. గంగపుత్రులు వేరే ప్రాంతాలకు వలసలు పోకుండా ఉండేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పోర్టుతో పాటు మరో రెండు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం జరుగుతోందని, బుడగట్లపాలెం తీరంలో రూ.365 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, అంబటి రాంబాబు, గుడివాడ అమర్‌నాథ్, స్పీకర్ తమ్మినేని సీతారాం తదితరులు పాల్గొన్నారు.ఒకే అబద్ధాన్ని పదే పదే చెప్పి, అదే నిజమని నమ్మించే చీకటి యుద్ధం ఇప్పుడు ఏపీలో నడుస్తోందని సీఎం జగన్ అన్నారు. పేదల పక్షాన నిలబడ్డ మీ బిడ్డకు, వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న వారికి మధ్య నేడు యుద్ధం జరుగుతోందని అన్నారు.ఈ యుద్ధంలో నా ధైర్యం మీరు.. ఈ యుద్ధంలో నా నమ్మకం మీరు. ఈ యుద్ధంలో నా ఆత్మవిశ్వాసం మీరు. మీ బిడ్డ నమ్ముకున్నది.. దేవుడి దయ, మీ చల్లని దీవెనలు. తోడేళ్లంతా ఒక్కటవుతున్నాయి. ఈ అబద్ధాలను నమ్మకండి. వారి మాదిరిగా అబద్ధాలు చెప్పే అలవాటు మీ బిడ్డకు లేదు. మీ ఇంట్లో మంచి జరిగిందా లేదా అనేది మాత్రమే కొలమానంగా తీసుకోండి. మంచి జరిగిందనుకుంటే మీ బిడ్డకు సైనికులుగా మీరే నిలబడండి." అని అన్నారు.

# పైరసీకి చెక్

(మొదటిపేజీ తరువాయి)

మీడియాకు వెల్లడించారు. తదుపరి సమావేశాల్లో ఈ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం %ఖ, ా, ఖూ% పేరిట వయసుల వారీ సినిమా వర్గీకరణ విధానాన్నీ మార్చనున్నట్లు ఠాకూర్ తెలిపారు.సవరణ బిల్లును తీసుకొచ్చే ముందు భాగస్వామ్యపక్షాలతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు నిర్వహించినట్లు ఠాకూర్ వెల్లడించారు. "పరిశ్రమ కోరుకుంటున్నవన్నీ ఈ బిల్లులో ఉన్నాయి. వారి అంచనాలకు అనుగుణంగా ఈ బిల్లు ఉంటుంది. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరినీ ఈ బిల్లు సంతృప్తి పరుస్తుంది" అని ఠాకూర్ చెప్పారు. పైరసీ విషయంలో వచ్చిన డిమాండ్లకు అనుగుణంగా బిల్లులో కొన్ని నిబంధనలు తీసుకొస్తున్నట్లు ఠాకూర్ చెప్పారు. అలాగే, వయసుల వారీ వర్గీకరణ విధానంతో పాటు ప్రస్తుత చట్టంలోని కొన్ని అవసరమైన మార్పులు చేస్తున్నట్లు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అమల్లో ఉన్న ఉత్తమ విధానాలకు అనుగుణంగా ఈ బిల్లు ఉండబోతోందని చెప్పారు. బిల్లుకు సంబంధించి ఇంతకు మించిన విషయాలేవీ ఠాకూర్ వెల్లడించలేదు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాక దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఇటీవల ముంబయిలో జరిగిన ఓ సమావేశంలో సమాచార, ప్రసారాల శాఖ కార్యదర్శి అపూర్వచంద్ర ఇంటర్నెట్‌లో పైరసీ గురించి మాట్లాడారు. దీనిపై త్వరలో ఓ బిల్లును కేంద్రం తీసుకురాబోతోందని చెప్పారు. పైరేటెడ్ కంటెంట్‌ను ప్రదర్శించే సైట్లను బ్లాక్ చేయబోతున్నట్లు అందులో పేర్కొన్నారు. మరోవైపు ఇదే కేబినెట్ సమావేశంలో జాతీయ క్వాంటమ్ మిషన్ ప్రాజెక్ట్‌కు కేబినెట్ పచ్చజెండా ఊపింది. ఇందుకు రూ.6,003.65 కోట్లు వెచ్చించనున్నారు. ఇందులో భాగంగా 2023-24 నుంచి 2030-31 మధ్య ఈ మొత్తాన్ని ఖర్చు చేయనున్నారు. ఈ ఎనిమిదేళ్లలో 50 నుంచి 1,000 ఫిజికల్ క్యూబిట్స్‌తో క్వాంటమ్ కంప్యూటర్లను అభివృద్ధి చేయనున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మీడియాకు వెల్లడించారు.

# జగన్మోహన్ రెడ్డికి డెడ్‌లైన్ దగ్గర పడింది

(మొదటిపేజీ తరువాయి)

గన్ కల్చర్ గంజాయి కల్చర్ మితిమీరి పోయాయని ఆరోపించారు ఈ రెండింటికి అడ్డు కట్ట వేయడంలో జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు రాష్ట్రంలో భూముల కబ్జాలు పెరిగిపోయాయి చివరికి దళితుల భూములు కూడా ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా బద్వేలు నియోజకవర్గంలో వైకాపా ఆగడాలు మితిమీరిపోయినట్లు చంద్రబాబు ఆరోపించారు సమర్పించు ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు వైకాపా నాయకులు కార్యకర్తలు వాటాలు వేసుకుని పంచుకుంటున్నారని చంద్రబాబు ఆరోపించారు. వీటిపై తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక కమిషన్ వేస్తామని చంద్రబాబు మాట ఇచ్చారు. బద్వేలు నియోజకవర్గంలో దివంగత మంత్రి వీరారెడ్డి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు ఇప్పుడు ఆయన కుమార్తె మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆయన మనవడు రితేష్ కుమార్ రెడ్డి వీరారెడ్డి బాటలోనే నడుస్తున్నట్లు తెలిపారు. అలాగే నెల్లూరు జిల్లాలో ఎమ్మెల్యే మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తన రాజకీయ జీవితం ప్రజలకే అంకితం చేసినట్లు తెలిపారు. వారి సేవలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని చంద్రబాబు అన్నారు ఆనం రామ నారాయణ రెడ్డి కుమార్తె విజయమ్మ కోడలు కైవల్యా రెడ్డి కూడా ప్రజాసేవలో ఉన్నట్లు చంద్రబాబు తెలిపారు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిన్నాన్న దివంగత వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు న్యాయమూర్తులకు న్యాయవాదులకు పోలీసులకు ఒక కేస్ స్టడీ లాంటిదని అని అన్నారు ప్రపంచంలోని న్యాయమూర్తులు న్యాయవాదులు పోలీసులు వివేకానంద రెడ్డి కేస్ స్టడీ గురించి తెలుసుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన చెల్లెలు కాకుండా వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారికి మద్దతుగానిచ్చారంటే సిగ్గుపడాలని చంద్రబాబు అన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను కాల్చుకు తింటున్నారని చంద్రబాబు ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డిని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని ఉన్నారు మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు నుంచి తప్పించుకునేందుకు జగన్మోహన్ రెడ్డి అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు వైయస్ వివేకానంద రెడ్డిని ఎవరు హత్య చేశారు రాష్ట్ర ప్రజలందరికీ బాగా తెలుసునని చంద్రబాబు పేర్కొన్నారు. వివేకానంద రెడ్డి హత్య గురించి చంద్రబాబు విపులంగా మాట్లాడారు ముందు గుండెపోటుతో మరణించాడని చెప్పి ఆ తరువాత రక్తపు వాంతులతో చనిపోయినట్లు ప్రచారం చేశారని చెప్పారు పోస్టుమార్టం కోసం వివేకానంద రెడ్డి కూతురు పట్టుపట్టడంతో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయని అని అన్నారు.

నారాసుర రక్త చరిత్ర అని తన పత్రికలో జగన్మోహన్ రెడ్డి అద్భుత కల్పనతో అవాస్తవాలు ప్రచురించారని ఇదేవిధంగా తన సొంత మీడియాలో ఇలాంటి ప్రసారాలే అప్పట్లో చేశారని చంద్రబాబు ఆరోపించారు. అప్పట్లో రాష్ట్ర పోలీసులపై తనకు ఏమాత్రం నమ్మకం లేదని సి బి ఐ విచారణ కోరిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విచారణ వద్దని కోర్టులో తాను వేసిన పిటిషన్ వెనక్కి తీసుకున్నారని అన్నారు.

నేను కడప జిల్లాకు వస్తుంటే తను రౌడీల చేత అడ్డుకోవాలని ప్రయత్నించాడు. ఖబర్దార్ జాగ్రత్త తోకలు కత్తరిస్తానని చంద్రబాబు ఈ సందర్భంగా హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాయలసీమను కరువు కోరల్లోకి నెట్టివేశారు రైతాంగం సాగునీరు లేక అల్లాడిపోతుంది సరైన సమయంలో పంటలు పండించుకోలేక పోతున్నారు. దీనికంతటి కారణం జగన్మోహన్ రెడ్డి విధానాలే జగన్మోహన్ రెడ్డి మద్యం ద్వారా భూములు గనుల ద్వారా ప్రతిరోజు రెండు లక్షల కోట్లు వెనక వేసుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అక్రమ సంపాదన ఎక్కువైందన్నారుఒకటిన జీతాలు ఏవిఉద్యోగులు పోలీసులకు డి ఏ లేదు వారు దాచుకున్న డబ్బులు ఇవ్వడం లేదు ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు రావడం లేదు ఒకప్పుడు జీతాలు పెంచమని అడిగేవారు. కానీ ఇప్పుడు ఒకటవ తేదీన జీతాలు వస్తే చాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో 8500 కోట్ల రూపాయలతో రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పనులు జరిగాయి. గండికోట లిఫ్ట్ ద్వారా పులివెందుల కూడా నీళ్లు ఇచ్చి చీని చెట్లను కాపాడామని చంద్రబాబు అన్నారు టిడిపి పాలనలో పట్టిసీమ కారణంగా శ్రీశైలంలో 120 టీ ఎం సి నీటిని రాయలసీమకు ఇచ్చాము. ఇప్పుడు పోలవరం పనులు నిలిచిపోయాయి దానిని పూర్తిచేసి నల్లమల్ల సాగర్ ద్వారా బనక చర్లకు నీళ్లు ఇవ్వాలని అనుకున్నాము. రాయలసీమను హార్టికల్చర్ హబ్బుగా చేయాలని అప్పట్లోనే తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కానీ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అన్ని నాశనం చేశాడు జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ద్రోహిగా మారినట్లు చంద్రబాబు ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ఒక్కసారి మాత్రమే పోటీ చేసింది. అప్పట్లో గుంటూరు విజయవాడ గెలుచుకుంది. ఆ తరువాత ఎప్పుడూ కూడా పోటీ చేయలేదు అయితే ఈసారి మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలుచుకున్నాం. పులివెందులలో జగన్మోహన్ రెడ్డి పిల్లిగా మారిపోయాడు ప్రజలు కూడా చి కొడుతున్నారు.ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ నుంచి రాంగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచారు. టిడిపి కార్యకర్తలు నాయకులు ప్రజల్లో ఉంటే వచ్చే ఎన్నికల్లో పులివెందులలో కూడా తెలుగుదేశం జెండా ఎగురువేస్తామని చంద్రబాబు తెలిపారు. అలాగే బద్వేల్ లో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని చంద్రబాబు అన్నారు ఇందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు రితేష్ కుమార్ రెడ్డి కష్టపడి పనిచేయాలని కోరారు ఇంకా పలు విషయాల గురించి చంద్రబాబు మాట్లాడారు నాయకులు కార్యకర్తల్లో ఆయన ఉత్సవం నింపారు.సమావేశంలో మాజీ మంత్రులు అమర్నాథ్ రెడ్డి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పొలిట్ బ్యూరో సభ్యుడుశ్రీనివాసులు రెడ్డి కడప పార్లమెంట్ తెలుగుదేశం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి హరి ప్రసాద్ తదితర జిల్లా నాయకులతోపాటు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఐదుగురు పోలీసుల సస్పెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులపై సస్పెన్షన్ వేటు వేసింది. షాహగంజ్ పోలీస్ సీనియర్ అధికారి అశ్వని కుమార్ సింగ్‌తోపాటు ఓ ఇన్‌స్పెక్టర్, మరో ముగ్గురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ యూపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేసుకు సంబంధించి ఈ ఐదుగురు పోలీసులను ప్రశ్నించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (%వాxు%).. విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించింది. ఈ ఐదుగురు పోలీసులు కూడా షాహగంజ్ పోలీస్ స్టేషన్లోనే విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా హత్య జరిగిన మెడికల్ కాలేజీ ప్రాంతం ఈ పోలీస్ స్టేషన్ పరిధిలోకే వస్తుంది.వైద్య పరీక్షల కోసం అతీక్, అష్రాఫ్‌లను మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలోనే జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు వారిపై తుపాకులతో అతి దగ్గరి నుంచి కాల్చారు. అప్రమత్తమైన పోలీసులు నింది తులను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. తాజాగా వారిని ప్రయాగ్‌రాజ్ కోర్టులో ప్రవేశపెట్టగా నాలుగురోజుల పాటు పోలీస్ కస్టడీకి విధించింది. ఇప్పటికే ముగ్గురు నిందితుల స్టేట్‌మెంట్లను రికార్డు చేసిన దర్యాప్తు బృందం.. సీన్ రీక్రియేషన్ చేపట్టేందుకు సిద్ధమైంది.

మరోవైపు ఈ కాల్పుల ఘటనపై ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఇప్పటికే ముగ్గురు సభ్యులతో జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. పోలీసుల సమక్షంలోనే కాల్పులు జరగడాన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని సమాజ్‌వాదీ, ఎంఐఎం అగ్రనేతలు ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే.

# పారిశుధ్య మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించండి

**చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను**

**వినియోగం లోకి తీసుకురండి**

**ఈఓఆర్డీలను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**డాక్టర్ మనజిర్ జిలాని సమూన్**



**నంద్యాల, :**

జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం అధ్వాన పరిస్థితిలో వుందని ఈఓఆర్డీలు, పంచాయతీ సెక్రెటరీలు ప్రత్యేక దృష్టి సారించి మెరుగుపరచకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పరిశుద్ధ మెరుగుదల పారిశుధ్య మెరుగుదల, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల వినియోగంపై ఈవోఆర్డీలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, డ్రామా ఏపీడి తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మురుగు, చెత్తాచెదారం అధ్వాన రీతిలో ఉన్నట్లు ప్రతిరోజు పత్రికల్లో వస్తున్నప్పటికీ సంబంధిత ఈవోఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు ఏమాత్రం శ్రద్ధ చూపక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈవో ఆర్డీలు పనితీరు మెరుగుపరుచుకుని పారిశుధ్య చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగుపరచకపోతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా పైప్ లైన్, మోటార్ మరమ్మతుల పనులు చేపట్టాలన్నారు. చేతి పంపుల రిపేర్లు చేయడంతో పాటు బోర్లకు డీపనింగ్, ఫ్లెషింగ్ పనులు ఎప్పటికప్పుడు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈవోఆర్డీలు పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి పారిశుద్ధ మెరుగుదలపై పటిష్ట ప్రణాళిక రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రతిరోజు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ఈఓఆర్డిలను ఆదేశించారు. స్పందన సమస్యల అసంతృప్తిపై కారణాలను అన్వేషించి తిరిగి పునరావృతం కాకుండా ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని మండలాలలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగులో ఉన్న షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఈవోఆర్డీలనుఆదేశించారు. గత రెండు సంవత్సరాల నుండి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ ఈఓఆర్డిలు తమ దృక్పథాన్ని మార్చుకొని షెడ్ల నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. స్థల సమస్య, స్థానిక సమస్యలు ఎదురైతే సంబంధిత తాసిల్దార్, సర్పంచ్ లను సంప్రదించి పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో చెత్త చెదారం తొలగించి వాటిని సంపద తయారీ కేంద్రాల్లో ఎరువుగా మార్చడం వల్ల గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. మరోవైపు గ్రామాల్లో కూడా పారిశుధ్యం మెరుగవుతుందన్నారు. నిధులు లేవని, స్థల సమస్య ఉందని కారణాలు చెప్పి తప్పించుకోవడం సరికాదని నిర్ణీత గడువులో బిల్లులు అప్లోడ్ చేస్తే నిధులు మంజూరు అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

# విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంస, ప్రోత్సాహకాలు

**జగిత్యాల,**

డయల్ 100 కాల్ కి తక్షణమే స్పందించి యువతి ప్రాణాలు కాపాడిన బ్లూకోట్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అభినందించారు..జగిత్యాల ప్రాంతానికి చెందిన ఓ యువతి వివాహం జరగడం లేదని, జీవితంపై విరక్తితో మల్యాల రైల్వే స్టేషన్ సమీపంలో ఆత్మహత్య చేసుకుంటునన్ను అని తన అన్నకు ఫోన్ కాల్ చేసి తను రైలు కింద పడి చనిపోతున్నట్లు చెప్పింది.వెంటనే యువతి అన్న 100 డయాల్ కు కాల్ చేసి విషయం తెలుపడంతో బ్లూకోట్ సిబ్బంది సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా యువతిని కాపాడిన పోలీస్ స్టేషన్ కు తరలించారు. తక్షణమే స్పందించి యువతి ప్రాణాలు కాపాడిన బ్లూకోట్ హెడ్ కానిస్టేబుల్ కనకయ్య , కానిస్టేబుల్ తిరుపతి లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంస పత్రం అందజేశారు.రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, కేసుల దర్యాప్తు ఖచ్చితమైన విశ్లేషణ, నేరాల నివారణ,సమర్ధవంతమైన విచారణ,ప్రోయాక్టివ్ పోలీసింగ్,కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మొదలైన రక్షణ క్రియాత్మక రంగాలలో వారు సాధించిన ప్రతిభ అధారంగా పలు ప్రమాణాలను పరిగణనలోకి



తీసుకొని నాలుగు కేటగిరీలలో పోలీస్ స్టేషన్లను ఎంపిక చేయడం జరుగుతుంది. 2023 సంవత్సరానికి గాను క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించిన తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లతో తుది జాబితా రూపొందించి వాటిలోంచి ఉత్తమ పోలీసు స్టేషన్లు గా రాష్ట్ర పోలీస్ శాఖ ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లాలోని సారంగాపూర్ 5 వ స్థానం, జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ 14 వ స్థానం రావడం జరిగింది. సారంగాపూర్, జగిత్యాల రూరల్ ఎస్.ఐ లు మనోహర్ రావు ,అనిల్ లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంశ అందజేశారు. ఆదేవిదంగా పోలీస్ శాఖ ఉపయోగిస్తున్నసీసీటీఎన్ఎస్ 2.0 వర్షన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోరుట్ల, మేడిపల్లి, జగిత్యాల రూరల్ ఎస్సైలు సతీష్, సుధీర్ రావు, అనిల్ ను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంస పత్రం అందజేశారు.

# కోనసీమలో కరోనా కలకలం

**అమలాపురం:**

దేశ వ్యాప్తంగా క్రమంగా కరోనా బాధితుల సంఖ్య పెరుగుతూ ఉంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టాయి. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీ సహా కేరళ, మహారాష్ట్ర, లతో పాటు ఆంధ్రప్రదేశ్ లో కూడా కోవిడ్ కేసులు క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. ఏపీలో చాపకింద నీరులా విస్తరిస్తోంది కరోనా మహమ్మారి..అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 47మందికి పాజిటివ్ రావడం ఆందోళన కలిగిస్తోంది.. పి.గన్నవరం సీహెచ్‌సీలో ఐదుగురికి కరోనా సోకింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కోవిడ్ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఇదే విషయంపై జిల్లా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. ప్రతికూల వాతావరణమే రోజు రోజుకు పెరుగుతున్న కేసులకు కారణం అని చెప్పారు. ఇప్పటి వరకూ జిల్లా వ్యాప్తంగా 47 కోవిడ్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.తాజాగా డి.గన్నవరం అఊఅ లో ఐదుగురికి కోవిడ్ పాజిటివ్ గా నిర్ధారణ అయింది. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం అయింది. అధికారులను అప్రమత్తం చేసింది. గత కొద్ది రోజులుగా జిల్లాలో కేసుల సంఖ్య పెరుగుతోందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దుర్గారావు చెప్పారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వే చేయిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకూ జిల్లా వ్యాప్తంగా 47 కోవిడ్ కేసులు నమోదయ్యాయని.. అయితే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పారు. కరోనా నిర్ధారణ అయినా బాధితులు హోమ్ ఐసోలేషన్ లో ఉండి చికిత్స తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్కరుగా అందరూ కోలుకుంటున్నారని. పరిస్థితులు ఆందోళన కరంగా లేవని.. అయినప్పటికి ముందు జాగ్రత్త చర్యలుగా కరోనా నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు దుర్గారావు.మరోవైపు కాకినాడలో కరోనా మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి..ఇప్పటివరకూ కేసులే అనుకుంటే ఇప్పుడు మరణాలు సంభవించడం ఆందోళన కారణమైంది.. కాకినాడ జీజీహెచ్‌లో కొవిడ్‌తో ఇద్దరు మృతి చెందారు..న్యూమోనియాతో ఆసుపత్రిలో చేరారు పేషెంట్లు..ఆ ఇద్దరికి కరోనా సోకడంతో జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు..

### విచిత్రమైన వాతావరణం

వేసవి వచ్చేసింది. ఎండాకాలం ప్రారంభమైపోయింది. పలు ప్రాంతాల్లో ఎండల వేడికి జనం అల్లాడుతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. అయితే, మండుతున్న వేసవిలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో భిన్న వాతావరణం కనిపిస్తోంది. ఉదయాన్నే అక్కడ మంచు కమ్మేస్తోంది.. ఇదీ ఏమైనా శీతాకాలామా అనే డౌట్ కలిగిస్తోంది..? అక్కడున్న పరిస్థితులు చూస్తుంటే మీరే నమ్మరు.. సరిగ్గా ఉదయం పది దాటితే మాడుపగిలేలా ఎండ దంచికొడుతుంది.. అదే ఉదయాన్నే సూర్యుడు ఇంకా పొద్దు పొడవకముందే వచ్చే మంచు చూస్తుంటే అక్కడి ప్రాంత ప్రజలు నోరెళ్లబెడుతున్నారు. ఎండలు దంచికోడుతున్న వేళ.. మంచు కురవడం ఏంటీ.. అంటూ ఆశ్చర్యపోతున్నారు.శీతాకాలంలో మంచు కురవడం కామన్.. కానీ.. ఎండాకాలంలో మంచు ఏంటని ముమ్మిడివరం వాసులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. అయితే నియోజకవర్గంలో ఉదయం మంచు.. తర్వాత సూర్యుడు భగభగలు.. ఈ విచిత్ర వాతావరణంతో ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపు సూర్యుడి ప్రతాపం.. మరోవైపు ఉదయమే మంచు కమ్మేయడం వంటి పరిస్థితులు ఇక్కడి ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. నాలుగు రోజులుగా చోటుచేసుకున వాతావరణ మార్పులతో తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు..ఇక కోవిడ్ పాజిటివ్ కేసులు పెరగడానికి వాతావరణ పరిస్థితులే కారణం అంటున్నారు వైద్య నిపుణులు..విచిత్ర వాతావరణ పరిస్థితుల్లో ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు వైద్యులు.

# రోన్ లో ఎవరు గెలిస్తే వారిదే అధికారం

**బెంగళూరు:**

కర్నాటకలోని రోన్ (ఖీనీని) నియోజకవర్గంలో ఏ పార్టీ గెలుస్తుందో, ఆ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని కర్నాటక రాజకీయ నాయకుల్లో ఒక నమ్మకం. 1957 నుంచి అలాగే జరుగుతోంది. రోన్ లో గెలిచిన పార్టీదే రాష్ట్రంలో అధికారం. అంటే, 1957 నుంచి రోన్ నియోజకవర్గంలో విపక్ష ఎమ్మెల్యే లేడు. అంతా అధికార పార్టీ ఎమ్మెల్యేలే. ఇలాంటి వింత నియోజకవర్గం దేశంలో మరొకటి ఉండదు కావచ్చు.అంతేకాదు, కర్నాటక లో మొత్తం 84 స్వింగ్ సీట్లు (ఉన్నాయి. ఈ సీట్లలో మెజారిటీ సీట్లను ఏ పార్టీ గెల్చుకుంటే, రాష్ట్రంలో అధికారం ఆ పార్టీదే. 2008 నుంచి ఈ వరుస కొనసాగుతోంది. ఈ విషయాన్ని బెంగళూరులోని అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ రీసెర్చ్ చేసి కనిపెట్టింది. ఆ యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం.. కర్నాటక అసెంబ్లీలో మొత్తం సీట్ల సంఖ్య 224. ఇందులో 84 స్థానాలు అంటే పెద్ద సంఖ్యనే. ప్రతీ ఐదేళ్లకు ఒకసారి కర్నాటకలో ప్రభుత్వం మారడానికి ఈ 84 స్వింగ్ సీట్లే ఒక కారణం. ఈ 84 సీట్లలో ఒకటి ఇంతకుముందు చెప్పుకున్న రోన్ నియోజకవర్గం. ఈ 84 నియోజకవర్గాల ఓటర్లకు ప్రతీసారి సిటింగ్ ఎమ్మెల్యేను, తద్వారా రూలింగ్ పార్టీని ఓడించడం ఒక అలవాటుగా మారింది.2018 లో ఈ 84 స్వింగ్ సీట్ల లో బీజేపీ 54 స్థానాలను గెల్చుకుంది. కాంగ్రెస్ 19 స్థానాలను, 8 సీట్లను జేడీఎస్ గెల్చుకున్నాయి. 2018లో బీజేపీ 104 స్థానాల్లో గెలిచి అతిపెద్ద పార్టీగా నిలిచింది. కానీ, 78 సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్, 37 సీట్లు గెల్చుకున్న జేడీఎస్ కలిసి కూటమిగా అధికారంలోకి వచ్చాయి. ఈ 84 స్వింగ్ సీట్ల విషయానికి వస్తే, లింగాయత్ వర్గం ఆధిపత్యం ఉన్న ప్రాంతాల్లోని, అలాగే కోస్టల్ కర్నాటకలోని ఈ స్వింగ్ సీట్లలో బీజేపీ గెలుస్తూ వస్తోంది. దక్షిణ కర్నాటకలో జేడీఎస్ గెలుస్తూ వస్తోంది. లింగాయత్ లు బలంగా ఉన్న ప్రాంతాల్లో బాంబే - కర్నాటక ప్రాంతం ఒకటి. 2018 లో ఈ ప్రాంతంలో ఈ స్వింగ్ సీట్లు 19 ఉన్నాయి. బలమైన లింగాయత్ నేత యెడియూరప్ప సహకారంతో బీజేపీ గెల్చుకుంది. ఈ సారి ఎన్నికల్లో యెడియూరప్ప పోటీ చేయడం లేదు. బాంబే - కర్నాటక ప్రాంతంలో మొత్తం 50 నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో 2018లో బీజేపీ30, కాంగ్రెస్ 17, జేడీఎస్ 2 సీట్లు గెల్చుకున్నాయి. లింగాయత్ లకు రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీతో బీజేపీ అత్యధిక సీట్లను గెల్చుకోగలిగింది.సెంట్రల్ కర్నాటక లో ఈ స్వింగ్ సీట్లు 20 ఉన్నాయి. ఇక్కడ లింగాయత్ లతో పాటు, వొక్కలిగకమ్యూనిటీ కూడా బలంగా ఉంది. ఇక్కడి స్వింగ్ సీట్లలో 2018లో బీజేఎ 16 సీట్లను గెల్చుకుంది. అలాగే, ఈ సెంట్రల్ కర్నాటక ప్రాంతంలో మొత్తం 37 సీట్లు ఉన్నాయి. వాటిలో 2018లో బీజేపీ 21, కాంగ్రెస్ 13, జేడీఎస్ 2 సీట్లను గెల్చుకున్నాయి. కోస్టల్ కర్నాటక లో ముస్లిం జనాభా 20%. ఇక్కడ బీజేపీ బలంగా ఉంది. ఇక్కడి మొత్తం 19 స్థానాల్లో 10 స్వింగ్ సీట్లు. 2018లో ఈ ప్రాంతంలో బీజేపీ 16, కాంగ్రెస్ 3 సీట్లు గెల్చుకున్నాయి. అలాగే, హైదరాబాద్ కర్నాటక ప్రాంతంలోని మొత్తం 40 నియోజకవర్గాల్లో 2018లో బీజేపీ, 12 స్వింగ్ సీట్లు సహా 21 స్థానాలు గెల్చుకుంది. కాంగ్రెస్ 15, జేడీఎస్ 5 స్థానాల్లో గెలుపొందాయి. వొక్కలిగ కమ్యూనిటీ ఆధిపత్యం ఉన్న ఓల్డ్ మైసూరుగా పిలిచే దక్షిణ కర్నాటక లో జేడీఎస్ బలంగా ఉంది. 2018 లో ఇక్కడ జేడీఎస్ 26 సీట్లు గెల్చుకుంది. కాంగ్రెస్ 11, బీజేపీ 9 స్థానాల్లో గెలిచాయి. ఈ సారి ఈ ప్రాంతంలో బీజేపీ 41 మంది వొక్కలిగ అభ్యర్థులను బరిలో నిలిపింది

# పొంగులేటీ.. జూపల్లికి జాతీయ పార్టీల ఆఫర్లు

**హైదరాబాద్:**





ఖమ్మం జిల్లా సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోసం కాంగ్రెస్ , బీజేపీ మంతనాలు జరుపుతున్నాయి. ఆయన కూడా ఈ నెలలో నిర్ణయం తీసుకోవాలనుకుంటున్నారు. కాంగ్రెస్ తరపున రాహుల్ టీం వచ్చి ఆయనతో చర్చలు జరిపింది. పొంగులేటితో పాటు జూపల్లి కృష్ణారావును కూడా చేర్చుకోవడానికి చర్చలు ప్రారంభించారు. అనుచరులందరికీ టికెట్లు ఇస్తే కాంగ్రెస్లోకి వచ్చే అంశాన్ని పరిశీలిస్తానని పొంగులేటి వారికి హామీ ఇచ్చినట్టు చెబుతున్నారు. బీజేపీ తాము ఇస్తామని కబురు పంపింది. ఇంకా పొంగులేటి నిర్ణయం తీసుకోలేదు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయాలంటే.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవసరం అని కాంగ్రెస్ నమ్ముతోంది. పార్టీలో చేరిక అంశంపై రాహుల్ టీం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఆయన ఇంట్లో కలిసి సుదీర్ఘంగా చర్చించింది. ఖమ్మం జిల్లాలో పొంగులేటికి ఉన్న గ్లామర్ ఆయనకున్న ఆర్థిక బలం సామాజిక బలం అన్నీ కూడా కాంగ్రెస్ కు కలిసొస్తాయని అంచనా వేస్తున్నారు. కొంతకాలంగా పొంగులేటి ఏ పార్టీకి వెళ్తారోనన్న చర్చ జరుగుతోంది. ఆయన బిజెపిలోకి వెళ్తారని ఓ ప్రచారం ఉంది. ఎందులోకి వెళ్లాలన్నది ఇంకా నిర్ణయించుకోలేదని తమ అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పొంగులేటి చెబుతునారు. ఖమ్మం జిల్లాలో మొత్తం పది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. తనను బి.ఆర్.ఎస్. నాయకత్వం సస్పెండ్ చేసిన సమయంలో వచ్చే ఎన్నికల్లో ఖమ్మంలోని మొత్తం 10 స్థానాల్లో ఏ ఒక్కదాంట్లోనూ బి.ఆర్.ఎస్. అభ్యర్థి గెలిచే ప్రసక్తే లేదని పొంగులేటి సవాల్ విసిరారు. ఒక్కరంటే ఒక్క బి.ఆర్.ఎస్. అభ్యర్థి కూడా ఖమ్మం నుండి తెలంగాణ అసెంబ్లీలో అడుగు పెట్టే పరిస్థితి ఉండదన్నారు పొంగులేటి శ్రీనివాసరెడ్డి. పొంగులేటి బలం తెలుసు కాబట్టే రాహుల్ గాంధీ టీం ఆయన్ను బిజెపి తన్నుకుపోకుండా ముందస్తుగా జాగ్రత్త పడింది. ఖమ్మం జిల్లాలో మధిర నియోజకవర్గం నుండి భట్టి విక్రమార్క భద్రాచలం నుండి సొదెం వీరయ్య ప్రాతినిథ్యం వహిస్తున్నారు. పొంగులేటి కాంగ్రెస్ లో చేరితే సిటింగ్ స్థానాలైన మధిర భద్రాచలం మినహా మిగతా 8 నియోజకవర్గాల్లో పొంగులేటి చెప్పిన వారికే టికెట్లు ఇవ్వడానికి కూడా కాంగ్రెస్ నాయకత్వం సుముఖంగా ఉన్నట్లు చెబుతున్నారు. బిజెపికి బలం లేదు కాబట్టి ఆ పార్టీలోకి వెళ్లడం కన్నా కాంగ్రెస్ లో చేరితేనే బెటరని పొంగులేటి శ్రేయోభిలాషులు సలహా ఇస్తున్నారు. ఖమ్మం జిల్లా మొత్తాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తోన్న పొంగులేటి ఖమ్మంలో సత్తా చాటగలిగితే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ చక్రం తిప్పవచ్చని భావిస్తున్నట్లు సమాచారం. ఇంకో అనుకూల అంశం ఏంటంటే ఖమ్మంలో పొంగులేటి రాకను వ్యతిరేకించే కాంగ్రెస్ నేతలు కూడా ఎవరూ లేరు. అది అసలు సిసలు అడ్వాంటేజ్. ఒక వేళ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ లో చేరిపోతే పొంగులేటి ద్వారానే మరో బి.ఆర్.ఎస్. బహిష్కృత నేత జూపల్లి కృష్ణారావును కూడా కాంగ్రెస్ లో చేర్పించాలన్నది హస్తం నేతల వ్యూహంగాచెబుతున్నారు.పొంగులేటితో పాటు జూపల్లి కృష్ణారావు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో తనతో పాటు తన సన్నిహితులకు టికెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. కాంగ్రెస్ నుంచి జూపల్లికి ఒత్తిడి వస్తోంది. కేసీఆర్ను ఓడించాలన్న లక్ష్యం కాంగ్రెస్లో చేరితేనే నెరవేరుతుందని, ఈ టైంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని హస్తం నేతలు సూచిస్తున్నారు. ఢిల్లీ నుంచి కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలే జూపల్లితోనూ సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు బీజేపీకి చెందిన ఢిల్లీ నేతలు సైతం వీరిద్దరిని తమ పార్టీలో చేర్చుకోవడంపై సీరియస్గా ప్రయత్నాలు చేస్తున్నారు. వీళ్లద్దరు ఏ పార్టీలో చేరితే రానున్న రోజుల్లో ఆ పార్టీలోకే మిగతా నేతల వలసలు ఉంటాయనే అంచనాలు ఉన్నాయి. జాతీయ పార్టీలు రెండూ ఈ ఇద్దరు నేతలకు ఆఫర్ల మీద ఆఫర్లు ఇస్తుంటే.. బీఆర్ఎస్.. వీరికి కనీసం టిక్కెట్లు ఎందుకు కేటాయించడానికి సిద్ధపడలేదన్నది తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గామారింది.

# వివేకా కేసులో ట్విస్టులే... ట్విస్టులు

**హైదరాబాద్:**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన వివేకానందరెడ్డి హత్య కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. కొత్త వాదనలు.. సరికొత్త అంశాలు తెరమీదకు వస్తున్నాయి. కీలక దశకు చేరిన ఈ కేసులో ఇప్పటికే భాస్కర్ రెడ్డి అరెస్టు కాగా.. 25 వరకూ అవినాష్ రెడ్డికి ఆరెస్టు వద్దంటూ ముందస్తు బెయిలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది హైకోర్టు. మొత్తానికి ఆస్తులు- అప్పులు, సెంటిమెంట్లు-సెటిల్మెంట్లు, వివాహేతర సంబంధాలు- రాజకీయాలంటూ అనేక మలుపులు తిరుగుతోంది. అవినాష్ రెడ్డి ఫ్యామిలీ మీద ఎన్ని ఆరోపణలు ఉన్నాయో.. వివేకా కుమార్తె సునీతారెడ్డి కుటుంబంపైనా అదే స్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటు రాజకీయంగానూ ఈ కేసు ప్రకంపనలు సృష్టిస్తోంది.వివేకానందరెడ్డి హత్య జరిగి నాలుగేళ్లు గడిచిపోయింది. ఈ మధ్యలో లెక్కలేనన్ని ట్విస్టులు చోటుచేసుకున్నాయి. సుప్రీం జోక్యంతో విచారణను మరింత వేగవంతం చేసింది సీబీఐ. ఇన్వెస్టిగేషన్ తుదిదశకు చేరుకున్న నేపథ్యంలో ఆరోపణలు, ప్రత్యారోపణలు తారస్థాయికి చేరుకున్నాయి. వైఎస్ భాస్కర్‌రెడ్డి అరెస్టు తర్వాత అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. నిన్న, ఇవాళ సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. హత్య జరిగిన రోజు ఘటనలు.. తర్వాత జరిగిన పరిణామాలపై వాడీవేడిగా వాదనలు వినిపించారు న్యాయ వాదులు. వివేకా చనిపోయారని అవినాష్‌కు చెప్పింది సునీత భర్త సోదరుడు శివప్రకాశ్ రెడ్డి అని అవినాష్ తరపు న్యాయవాది వాదించారు. అనేక ఆధారాలు కళ్లముందున్నా వాటిని పక్కనపెట్టి తనను టార్గెట్ చేసి విచారణ జరుగుతుందని అవినాష్ ఆరోపిస్తున్నారు .అయితే శాస్త్రీయంగా, సాంకేతికంగా అన్ని ఆధారాలు సేకరించామని సుప్రీంకోర్టు కూడా ఈ నెల30లోగా విచారణ పూర్తి చేయాలని ఆదేశించిన నేపథ్యంలో అవినాష్‌రెడ్డికి ముందస్తు బెయిల్ వద్దని సీబీఐ వాదించింది. ఈ నెల 25 వరకు అరెస్ట్ చేయొద్దని హైకోర్టు ఆదేశించడంతో ఊరట లభించినట్టు అయింది. అటు ఇప్పటికే అరెస్టు అయిన ఉదయ్‌కుమార్, వైఎస్ భాస్కర్‌రెడ్డిలను కస్టడీకి అనుమతించింది సీబీఐ న్యాయ స్థానం.లీగల్ ఫైట్ అటు నడుస్తుండగానే మరోవైపు ఈ వ్యవహారం రాజకీయంగాపై దుమారం రేపుతోంది. కేసు నుంచి బయటపడేందుకు లాబీయిస్టులను వాడుకుం టున్నారని విపక్షాలు ఆరోపిస్తుంటే.. స్వామిజీ లకు, లాబీయిస్టులకు తేడా తెలియకపోవడం విపక్షాల విజ్ఞతకే వదిలేస్తామంటోంది వైసీపీ.మరోవైపు ఈ కేసులో భాస్కర్‌రెడ్డి అరెస్టు నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు చేశారు ఈ పార్టీ రాష్ట్ర వ్యవహారాల సహ ఇన్‌ఛార్జ్ సునీల్ దేవధర్. మొత్తానికి ఈ వ్యవహారం అటు చట్టపరంగా.. ఇటు రాజకీయంగా సంచలనాలకు కేంద్ర బిందువైంది. మరి ఈ నెల 30తో ఇందులో ఉన్న చిక్కులన్నీ వీడి స్పష్టత వస్తుందా?

# సెహబాష్... మధుస్మిత జెనా దాస్

**లండన్ :**



బ్రిటన్‌లో ఉంటున్న భారతీయ మహిళ.. చీర ధరించి ఓ మారథాన్‌లో 42.5 కిలోమీటర్లు పరుగెత్తారు. మాంచెస్టర్‌లో జరిగిన మారథాన్‌లో ఒడిశాకు చెందిన ఆ మహిళ సంబల్‌పురి చేనేత చీరను ధరించి పాల్గొన్నారు. విజయవంతంగా మారథాన్‌ను పూర్తి చేశారు. 41 ఏళ్ల మధుస్మిత జెనా దాస్ 4 గంటల 50 నిమిషాల్లో 42.5 కిలోమీటర్ల మారథాన్‌ను పూర్తి చేశారు. అందమైన చీర, ఆరెంజ్ కలర్ స్నీకర్స్ ధరించి ఆమె మారథాన్‌లో పాల్గొన్నారు.మారథాన్‌లో ఒడియా మహిళ చీర ధరించి పరుగెత్తిన ఫొటోలను ఓ యూజర్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. “బ్రిటన్‌లోని మాంచెస్టర్‌లో ఓ ఒడియా మహిళ సంబల్‌పురి చీర ధరించి బ్రిటన్ రెండో అతిపెద్ద మాంచెస్టర్ మారథాన్ 2023లో పరుగెత్తారు. ఇదెంతో గొప్ప చర్య. ఆమె స్పూర్తి నాకు చాలా నచ్చింది!. సంబల్‌పూర్‌లో శతాబ్దాలుగా గిరిజనులు, జానపద కమ్యూనిటీకి చెందిన వారు కలిసి జీవిస్తున్నారు. ఆ ప్రాంతానికి ఎంతో ప్రత్యేకమైన సమ్మిళిత సాంస్కృతి గుర్తింపు ఉంది. సామరస్యాన్ని, శాంతిని కొనసాగిద్దాం” అని ఆ యూజర్ పోస్ట్ చేశారు.ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ఇంటర్నేషనల్ యూకే కూడా అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా.. చీర ధరించి మధుస్మిత ఎంతో సునాయాసంగా మారథాన్‌లో పరుగెత్తిన వీడియోను పోస్ట్ చేసింది. మారథాన్‌లో పాల్గొన్న ఆమెను స్నేహితులు, కుటుంబ సభ్యులు హర్షధ్వానాలతో ప్రోత్సహించడం ఆ వీడియోలో ఉంది.“మధుస్మిత జెనా.. బ్రిటన్‌లోని మాంచెస్టర్‌లో ఉంటున్న భారతీయురాలు. అందమైన సంబల్‌పురి చీరలో ఆమె ఎంతో సునాయాసంగా మాంచెస్టర్ మారథాన్ 2023లో పరుగెత్తారు. భారతీయ వారసత్వాన్ని ఆమె సగర్వంగా ప్రదర్శించారు. అలాగే భారతీయ వస్త్రధారణ గొప్పతనాన్ని కూడా చాటిచెప్పారు” అని ట్వీట్ చేసింది.మధుస్మిత జెనా దాస్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చాలా మారథాన్లు, అల్ట్రా మారథాన్‌లలో పాల్గొన్నారు. తాజాగా మాంచెస్టర్ మారథాన్‌లో సంబల్‌పురి చీర ధరించి పరుగెత్తడం పట్ల ఒడిశాకు చెందిన వారు గర్వం చేశారు. ఒడియా వారసత్వ సంపదను అంతర్జాతీయంగా ప్రదర్శించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే చీరలో పరుగెత్తడం చాలా కష్టమైన పని అంటూ కొందరు అన్నారు.చీరలో మారథాన్ పూర్తి చేసి, ప్రపంచానికి భారతీయ వస్త్రధారణను చాటిచెప్పిన మధుస్మితను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. “వావ్.. చూడడానికి ఎంతో అద్భుతంగా ఉంది. ప్రపంచానికి మన సంస్కృతిని తెలియజెప్పాల్సిన తీరు ఇది. విదేశీ వస్త్రధారణకు మొగ్గుచూపుతున్న వారందరూ ఆమెను చూసి నేర్చుకోవాలి” అని ఓ యూజర్ కామెంట్ చేశారు. “గొప్పగా అనిపిస్తోంది. యూఎస్ ఓపెన్‌లో ఆడుతూ పట్టా శారీ ధరించడం, ట్రియాథ్లాన్‌లో తషర్ సిల్క్ చీర ధరించి పాల్గొనడం చూస్తానని ఆశిస్తున్నా” అని మరో యూజర్ రాసుకొచ్చారు. మధుస్మిత పట్ల గర్వంగా ఉందని, ఆమె ఇలాగే ముందుకు సాగాలని మరికొందరు కామెంట్లు చేశారు.

# పలాస-కాశీబుగ్గ లో భారీ అగ్నిప్రమాదం

## 70కి పైగా బైకులు దగ్గం

**శ్రీకాకుళం**



శ్రీకాకుళం జిల్లాలో అగ్ని ప్రమాదం జరిగింది. పలాస-కాశీబుగ్గలో భగవతి థియేటర్ రోడ్డులోని బైక్ షోరూమ్, హార్డ్వేర్ షాపులో మంటలు చెలరేగాయి. బుధవారం తెల్లవారుజామున పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు షాపు యజమానులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు అగ్నిమాపక సిబ్బంది స్థానికులతో కలిసి మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. అయితే బైక్ షోరూమ్ బ్యాటరీ పేలడంతో ఘటన జరిగినట్లు చెబుతున్నారు.ఈ ఘటనలో మొత్తం 70కి పైగా ద్విచక్ర వాహనాలు పూర్తి దగ్ధమైనట్లు యజమానులు చెబుతున్నారు. ముందు బైక్ షోరూమ్లో మంటలు చెలరేగగా.. ఆ తర్వాత పక్కనే ఉన్న హార్డ్ వేర్ షాపులోకి కూడా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో మూడు షాపులు దగ్ధమయ్యాయి. బైక్ షోరూమ్తో పాటుగా బ్యాటరీ షాపు, హార్డ్వేర్ షాపు కూడా దగ్ధమైంది. భారీగా ఆస్తి నష్టం సంభవించిందని యజమానులు చెబుతున్నారు.

## న్యాయం చేయాలని నిర్వాసితుల అందోళన

**హనుమకొండ**

భూమి కోల్పోయిన తమకు న్యాయం చేయాలని బాధితులు ఆందోళనకు దిగారు. కమలాపూర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ముందు బైఠాయించి బాధితులు నిరసన తెలిపారు. నిర్మాణం కోసం భూమి ఇచ్చిన తమకు బిఆర్ యస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. సొంత భూములు ఇచ్చి ఏడు సంవత్సరాలు దాటినా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టింపు లేకుండ వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పాఠశాలకు భూమి ఇస్తే మరో చోట భూమి కేటాయించడంతో పాటు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉన్న ఇల్లు కూలగొట్టి పాఠశాల కట్టి నాకు ఇల్లు లేకుండా చేశారని శివజ్యోతి అనే బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చకపతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఆర్టీసీ బస్సుకు తృటి తప్పిన పెనుప్రమాదం

**ఉంగుటూరు**

సుమారు 30 మంది ప్రయాణికులతో విజయవాడ నుండి కాకినాడ వెళుతున్న ఆర్టీసీ బస్సు ఒక్కసారిగా ముందు టైరు బ్లాస్ట్ కావడంతో బస్సు అదుపు తప్పి డివైడర్ను ఢీ కొట్టి ఐరన్ ర్యాంపును దాటి చెట్టును ఢీ కొంది, ఈ ప్రమాదం లో ఎవ్వరు గాయాలు అవ్వకుండా సురక్షితంగా బయటపడ్డారు ట్రాఫిక్ స్థభించడంతో టోల్ ప్లాజా రెస్కు సిబ్బంది మరియు ఉంగుటూరు ఎస్సై ఘటన స్థలాని కి చెరుకుని ట్రాఫిక్ నుదారిమళ్ళించారు.

## సీఎం జగన్ రాజీనామా చేయాలి

**విజయవాడ**

వివేకా హత్య కేసుపై ఢిల్లీలో పైరవీలకు జగన్ తెరలేపారని టీడీపీ నేత దేవినేని ఉమా మహేశ్వరరావు ఆరోపించారు. ఢిల్లీలో సీఎం అందుబాటులో ఉండాలని సీఎస్ చెబుతారా ? రాష్ట్రం దివాళా తీసిందని నిన్నటి సీఎస్ ప్రకటనతో అర్థమవుతోంది. అవినాష్ ను కాపాడేందుకే జగన్ ఢిల్లీ పర్యటన వంకలు. ఏమాత్రం నైతిక విలువలున్నా సీఎం పదవికి జగన్ రాజీనామా చేయాలని అయన డిమాండ్ చేసారు.

## 10,542 కరోనా పాజిటివ్ కేసులు

**న్యూఢిల్లీ :**

దేశంలో కొత్తగా 10,542 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 4.48 కోట్లు (4,48,45,401)కు చేరింది. ఇందులో 4,42,50,649 మంది బాధితులు మహమ్మారి నుంచి కోలుకున్నారు. మరో 63,562 కేసులు యాక్టివ్‌గా ఉండగా, 5,31,190 మంది మరణించారు. గత 24 గంటల్లో 8175 మంది కోలుకోగా, కొత్తగా 27 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల్లో 0.14 శాతం యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. రికవరీ రేటు 98.67 శాతం, మరణాల రేటు 1.18 శాతంగా ఉందని పేర్కొంది. ఇప్పటి వరకు 220.66 కోట్ల (220,66,27,758) కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ తుదిదశ పనులు పరిశీలించిన మంత్రి వేముల

**న్యూ ఢిల్లీ**



బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో వసంత్ విహార్ లో నిర్మిస్తున్న భారత రాష్ట్ర సమితి కేంద్ర కార్యాలయ తుది దశ నిర్మాణ పనులను బుధవారం నాడు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. కేసిఆర్ ఆలోచనల ప్రకారం బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ నిర్మాణ ఫినిషింగ్ వర్క్స్ పై మంత్రి నిర్మాణ సంస్థకు పలు సూచనలు చేసారు. కార్యాలయ ఫర్నీచర్ పరిశీలించారు. అధినేత కేసీఆర్ విధించిన నిర్ణీత గడువులోగా నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని మంత్రి వారికి స్పష్టం చేశారు.

## షార్ట్ సర్క్యూట్ లో తాటాకిళ్లు దగ్ధం..బాలిక మృతి



**ఏలూరు**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లోని తాటి రామన్న గూడెం లో షార్ట్ సర్క్యూట్ తో తాటాకిల్లు దగ్ధం అయింది. ప్రమాద సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న 11 నెలల చిన్నారి మంటల్లో చిక్కుకోవడం తో బాలిక కు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం జంగారెడ్డి గూడెం ఏరియా ఆసుపత్రి కి తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందింది. ఇంటిలోని సామగ్రి అగ్ని కి ఆహుతి అయింది. .

# మంగళగిరి వైసీపీలో కొత్త ముఖం

**గుంటూరు:**

వైసీపీలో మంగళగిరి సీటెవరికి... ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ గా మారింది. ఎన్నికలకు ఇంకో ఏడాది సమయం ఉన్నప్పటికీ అప్పుడే సీట్ ఎవరికి అనే విషయంపై చర్చ మెదలైంది. 2019లో పసుపు కుంకుమ ఇచ్చినప్పటికీ చంద్రబాబు నాయుడు ఏపీలో ప్రజల నమ్మకాన్ని ఎందుకు పొందలేక పోయారని.. నారా లోకేష్ మంగళగిరిలో ఎందుకు ఓటమి పాలయ్యారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ప్రశ్నించారు. పెద్ద కోనేరు అభివృద్ధి పనులను ఆయన మంగళవారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే మీడియాతో మాట్లాడారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా 2024 లో దానికి కట్టుబడి పని చేస్తానని స్పష్టం చేశారు. మంత్రిగా ఉండి లోకేష్ పని చేయలేదనే ప్రజలు మంగళగిరిలో ఓడించారని అన్నారు. 2024 ఎన్నికల్లోను మంగళగిరిలో వైసీపీ జెండాను ఎగరవేస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో శాసన సభ్యుడు ఆర్కే కు టికెట్ కేటాయించడం లేదు, అందువల్లనే ఆయన పార్టీ కార్యక్రమాలకు... మా నమ్మకం నువ్వే జగన్ పేరిట నిర్వహించే కార్యక్రమానికి దూరంగా ఉంటున్నారు అంటూ ప్రతిపక్ష తెలుగుదేశం నేతలు చేస్తున్న ఆరోపణలపై మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కామెంట్స్ చేశారు. జగనన్నను, ఆర్కేను ప్రజలు నమ్మారు కాబట్టే అండగా నిలిచారని తెలిపారు. మంగళగిరిలో 2014-19 కి ముందు 2019 తర్వాత మధ్య జరిగిన అభివృద్ధి లో వ్యత్యాసం అందరికీ తెలుసని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పెద్ద కోనేరు అభివృద్ధి పనులను పూర్తి చేసి తీరుతామని అన్నారువైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణారెడ్డి గతంలో ఇలానే వార్తల్లో వ్యక్తిగా మారారు. ఇటీవల శాసనసభ్యులతో ముఖ్యమంత్రి జగన్ సమావేశం అయ్యారు. అయితే ఈ సమావేశానికి హాజరు కాని ఎమ్మెల్యేలలో ఆర్కే కూడా ఉన్నారు. ఆయన నియోజకవర్గంలోనే ముఖ్యమంత్రి నివాసం ఉంటున్నారు. అయినా ఈ సమావేశానికి ఆళ్ళ హాజరు కాకపోవటం చర్చకు తెరతీసింది. అయితే ఈ విషయంపై పార్టీ నేతలు ఆళ్లరామక్రిష్ణారెడ్డి వద్ద ప్రస్తావించగా, తన నియోజక వర్గంలోనే ఉంటున్న ముఖ్య మంత్రి జగన్ నిత్యం అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, వాటన్నింటికి తాను వెళ్ళటం లేదు కదా అని నవ్వుతూ ప్రశ్నించారంట. అంటే అసలు విషయాన్ని అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నది తన అభిప్రాయంగా మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే లైట్ తీసుకున్నారని చెబుతున్నారు .మంగళగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి బీసీ వర్గాలకు చెందిన నేతలకు భారీగా చేరికలు జరిగాయి. ఎమ్మెల్సీగా మురుగుడు హనుమంత రావును ఎంపిక చేశారు. అంతే కాదు తెలుగు దేశంలో కీలకంగా ఉన్న గంజి చిరంజీవిని సైతం పార్టీలోకి తీసుకువచ్చి, చేనేత విభాగ రాష్ట్ర అద్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఇక మాజీ శాసన సభ్యురాలు కాండ్రు కమలతో పాటుగా పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన నేతలు, బీసీ నేతలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టిలోకి తీసుకువచ్చారు. స్థానికంగా తెలుగు దేశం నుండి పోటీ చేసే నారా లోకేష్ కు పూర్తిగా చెక్ పెట్టేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇస్తారని ప్రచారం జోరందుకుంది.

# కాంగ్రెస్ టూ బీజేపీ... భారీ చేరికలు ఉంటాయా

**తిరుపతి:**

ఆంధ్రప్రదేశ్ బీజేపీలో పెద్ద ఎత్తున నేతల చేరికలు ఉండే అవకాశం కనపిస్తోంది. భారతీయ జనతా పార్టీలో చేరిన కిరణ్ కుమార్ రెడ్డి ఏపీ బీజేపీ బలోపేతం కోసం అప్పుడే గ్రౌండ్ వర్క్ ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన ఆయనకు రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతమైన పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో ఏపీలో ఆయన అనుచరులు ఎక్కువ మంది ఉన్నారు. అయితే జైసమైక్యాంధ్ర పార్టీ వైఫల్యం తర్వాత రాజకీయ భవిష్యత్ కోసం ఎక్కువ మంది ఇతర పార్టీల్లో చేరిపోయారు. కొంత మంది సొంత కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు వారందరూ మళ్లీ కిరణ్ కుమార్ రెడ్డితో టచ్‌లోకి వస్తున్నట్లుగా చెబుతున్నారు. కిరణ్ సమక్షంలో ఒకే సారి భారీగా చేరికల కోసం ప్లాన్ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. కొంత మంది మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా బీజేపీలో చేరే అవకాశాలు ఉన్నాయి. పల్లంరాజు, ఏరాసు ప్రతాప్ రెడ్డి, జీవీ హర్షకుమార్, రఘువీరారెడ్డి, శైలజానాథ్ వంటి పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా కిరణ్‌తో సన్నిహితంగా ఉన్నా.. కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టి రాలేదు. వీరందరితో చర్చలు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. బీజేపీ నాయకత్వం కూడా కిరణ్ కుమార్ రెడ్డికి పూర్తి స్థాయిలో చేరికల విషయంలో స్వేచ్ఛ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. పార్టీ బలోపేతం కోసం ఎవర్నీ అయినా ఆహ్వానించవచ్చునని వర్గ పోరాటాలకు అవకాశం ఉండకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇప్పటి వరకూ చాలా మంది కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరాలని అనుకున్నారు కానీ వారికి సరైన వేదిక దొరకలేదు. ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి చేరికతో వారందరికీ ఓ దారి కనిపించి నట్లయిందని భావిస్తున్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రాను రాను దిగజారిపోతోంది. అక్కడక్కడ మిగిలి ఉన్న నేతలు పార్టీ హైకమాండ్ పై అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల ఏపీ పీసీసీ చీఫ్ అధ్యక్షుడ్ని మార్చారు. అయితే ప్రజాప్రతినిధిగా కూడా ఎన్నిక కాని గిడుగు రుద్రరాజు నియమించడంతో చాలా మంది సీనియర్లు అసంతృప్తికి గురయ్యారు. బహిరంగంగానే తమ వ్యతిరేకతను తెలిపారు. కానీ ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు కిరణ్ సాయంతో వారంతా బీజేపీలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్కరుగా కాకుండా పెద్ద ఎత్తున మాజీ ప్రజాప్రతినిధులు బీజేపీలో చేరడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లుగా బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయంలో మంచి ముహూర్తం చూసుకుని చేరికల కార్యక్రమాలను ఖరారు చేసే అవకాశం ఉంది. కర్ణాటకలో కొ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఏపీ బీజేపీ వ్యవహారాల్లో పూర్తి స్థాయిలో దృష్టి పెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి మూడు వారాల పాటు కుటుంబంతో విదేశీ పర్యటనకు వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత చేరికలపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉంది.

# తెలంగాణలో తీన్మార్ మల్లన్న పార్టీ

**హైదరాబాద్ :**

తెలంగాణలో మరో కొత్త పార్టీకి రంగం సిద్ధమైంది. జైలు నుంచి విడుదలైన జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కీలక ప్రకటన చేశారు. తాను తెలంగాణ నిర్మాణ పార్టీ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తున్నానని ప్రకటించారు. మంగళ వారం రాత్రి చర్లపల్లి జైలు ముందే పార్టీ పేరు ప్రకటించారు తీన్మార్ మల్లన్న. తెలంగాణ నిర్మాణ పార్టీ పేరుతో కేసీఆర్ ను గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తాం అన్నారు. క్యూ న్యూస్ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న తాను కొత్తగా రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. బలహీన వర్గాల తరఫున తీన్మార్ మల్లన్న పోరాటం చేస్తున్నారన్నారు. వచ్చే నాలుగు నెలల్లో తెలంగాణలో కేసీఆర్ పేరు వినిపించకోకుండా చేస్తామన్నారు తీన్మార్ మల్లన్న.జైలు నుంచి విడుదలైన తీన్మార్ మల్లన్నకు క్యూ న్యూస్ సిబ్బంది, ఆయన అభిమానులు పూల దండలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కేవలం పోలీసులను నమ్ముకుని, వారి మీద ఆధారపడి కేసీఆర్ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. క్యూ న్యూస్ ఆఫీసుపై దాడులు జరిగాయిని, బాధితులు ఫిర్యాదు చేస్తే బాధితులనే పోలీసులు అరెస్ట్ చేశారని తెలిపారు. తీన్మార్



మల్లన్నను ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారని ఆరోపించారు. తనను జైల్లో వేసిన కేసీఆర్ కు కొన్ని నెలల్లో అన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తానని.. తీన్మార్ మల్లన్నకు జైలు కొత్త కాదన్నారు. గతంలో, ఇప్పుడు తాను జైల్లో దాదాపు 100 రోజులు గడిపినట్లు చెప్పారు. చర్లపల్లి జైలు ముందే తన స్థాపించనున్న పార్టీ పేరు తెలంగాణ నిర్మాణ పార్టీ అని ప్రకటించారు. తనకు బెయిల్ రాకుండా అడ్డుకున్నారని, కానీ ఎట్టకేలకు తాను విడుదలయ్యానని.. తన పోరాటం కొనసాగుతుందన్నారు. కల్వకుంట్ల కవిత సైతం తనలాగే కేసుల విచారణ ఎదుర్కోవాలన్నారు. ఆమె కిందపడితే గాయాలయ్యారని, ఆమె త్వరగా కోలుకోవాలని తీన్మార్ మల్లన్న ఆకాంక్షించారు. మహారాష్ట్రలో రాజకీయాలు చేయడానికి తెలంగాణలో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. తనపై నమోదైన అక్రమ కేసులపై చట్టపరంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు తనకు మద్దతు తెలిపారని, వీరి బాగు కోసం తన పోరాటం కొనసాగుతుందన్నారు. తీన్మార్ మల్లన్నకు హైదరాబాద్ మల్కాజ్ గిరి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. తీన్మార్ మల్లన్నతో పాటు మరో నలుగురికి బెయిల్ మంజూరు చేసిన కోర్టు.... ఒక్కొక్కరికి రూ.20 వేలు పూచీకత్తు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. బుధవారం తీన్మార్ మల్లన్న జైలు నుంచి విడుదల కానున్నారు. తీన్మార్ మల్లన్నకు రెండు కేసుల్లో సాధారణ బెయిల్ ఇచ్చింది కోర్టు. బెయిల్ కోరుతూ తీన్మార్ మల్లన్న మల్కాజ్ గిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల ఈ పిటిషన్ పై విచారించిన కోర్టు... తుది తీర్పును ఏప్రిల్ 17కు వాయిదా వేసింది. అదేవిధంగా ఏప్రిల్12న రెండో కేసు బెయిల్ పిటిషన్ పై మల్లన్న న్యాయవాది కోర్టుకు వివరాలు సమర్పించారు. అదే రోజు బెయిల్ పై ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే బెయిల్ పై తుది తీర్పును ఏప్రిల్ 17న ఇస్తామని గతంలో కోర్టు తెలిపింది. దీంతో తుది తీర్పు ఇచ్చారు న్యాయమూర్తి. తీన్మార్ మల్లన్నపై తెలంగాణ వ్యాప్తంగా 90 కేసులు పెట్టారు. ముందస్తు నోటీసు ఇవ్వకుండా తన భర్తను అరెస్ట్ చేశారని మల్లన్న భార్య మమత ఏప్రిల్ 3న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## బీఆర్ఎస్ తోనే సంక్షేమం



**కోరుట్ల :**

బీఆర్ఎస్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే వివిధ రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకుంటున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.సంజయ్ అన్నారు.. బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా ఉండడానికి కేసీఆర్ నైతృత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం కల్యాణ లక్ష్మి దీనికి సంబంధించిన మొత్తం 55 చెక్కులు 55 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు..అలాగేకోరుట్ల పట్టణ ,మండలానికి సంబంధించిన నిరుపేద కుటుంబాలకు హాస్పిటల్ వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడానికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 56 చెక్కులు 20 లక్షల 84 వేల రూపాయలు మొత్తం 111 చెక్కులు 75 లక్షల 85 వేల 380 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు ,కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ వంటి పథకాలు చరిత్రాత్మకమన్నారు. ఇలాంటి పథకాలను కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వేలాదిమంది మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి అందజేస్తున్నమన్నారు.. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాలకు గురవుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పూర్తి విశ్వాసం కల్పిస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఆహర్నిషలు కృషి చేస్తున్నా అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పరిపాలన కొనసాగిస్తూ, ఆడపిల్లల వివాహం కు ఒక మేనమామ లాగా కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం ద్వారా లక్షనూట పదహారు రూపాయలు అందజేస్తున్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు, ఎంపీపీ తోట నారాయణ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ ,మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం దివాళా తీసింది

**విజయవాడ**

నారా చంద్రబాబు నాయుడు 73 వ జన్మదినం సందర్భంగా నారావారి పల్లి నుండి నవ్యాంధ్ర నిర్మాణం వరకు ఆయన జీవిత ప్రస్థానం కథాగానం కేశినేని చిన్ని ఆధ్వర్యంలో విజయవాడ ఓ హోటల్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బుద్దా వెంకన్న, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, వర్లరామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమా, గుడివాడ టిడిపి నాయకులు వెనిగండ్ల రాము తదితరులు హాజరయ్యారు.

బుద్దా వెంకన్న మాట్లాడుతూ వివేకానంద రెడ్డి హత్య బాస్కర్ రెడ్డి,అవినాష్ రెడ్డి లకు ముందే చెప్పిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి. వివేకానంద రెడ్డి హత్య కేసులో ముఖ్య సూత్ర దారుడు జగన్ మోహన్ రెడ్డి మాత్రమే. కేవలం అవినాష్ రెడ్డి కి ఏం పి సీటు కోసం మాత్రమె వివేకానంద6 రెడ్డి ని హత్య చేయించిన జగన్ మోహన్ రెడ్డని అన్నారు.

మాజీ మంత్రి దేవినేని ఉమ మాట్లాడుతూ వివేకా హత్య కేసుపై ఢిల్లీలో పైరవీలకు జగన్ తెరలేపారు. ఢిల్లీలో సీఎం అందుబాటులో ఉండాలని సీఎస్ చెబుతారా.. ? రాష్ట్రం దివాళా తీసిందని నిన్నటి సీఎస్ ప్రకటనతో అర్థమవుతోంది. అవినాష్ ను కాపాడేందుకే జగన్ ఢిల్లీ పర్యటన వంకలు. ఏమాత్రం నైతిక విలువలున్నా సీఎం పదవికి జగన్ రాజీనామా చేయాలని అన్నారు.

## గోడ కూలి ముగ్గురికి తీవ్ర గాయాలు

**కాకినాడ**

సామర్లకోట బలుసుల పేటలో పునఃనిర్మాణంలో చర్చ్ గోడ కూలింది. శిధిలాల కింద ఇరుక్కుని కూలీలు పిట్టా అర్జునరావు, మచ్చా నాగేశ్వరరావు, యడగల అబ్రహంలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చంద్రబాబుకు వ్యతిరేకంగా వైకాపా నినాదాలు

**బద్వేలు**

బద్వేలు నాలుగు రోడ్ల కూడలిలో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధా దళిత సంఘ నాయకులతో చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు.యువగలంలో నారా లోకేష్ అంబేద్కర్ దూరవిద్య పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను ధర్నా...చంద్రబాబు గో బ్యాక్ అంటూ నల్ల బెలూన్లతోనినాదాలు...తెలుగు తమ్ముళ్లు పచ్చ బెలూన్లతో చంద్రబాబు జై అంటూ దీటుగా నినాదాలు..చంద్రబాబు కాన్వాయ్ వెంబడి తెలుగు తమ్ముళ్ల బాబుకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసారు.

# రైతులను గొప్పగా చూడాలన్నదే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం

**సమన్వయంతో వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి**

**పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**మంథని**

కరంటిచ్చి, నీళ్లిచ్చి, మందు బస్తాలు ఇచ్చి, పంటకు పెట్టుబడి సాయం ఇచ్చి రైతులను గొప్పగా చూడాలన్నదే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.బుధవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గింజ పోకుండా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటుందని అన్నారు. రైతులు ప్రతి పంట వచ్చినప్పుడల్లా రైస్ మిల్లర్లు వర్సెస్ రైతులు, హమాలీలు వర్సెస్ రైతులకు కొన్ని ఘర్షణలు జరుగుతుంటాయని, అట్టి ఘర్షణలు జరగకుండా రైతులు కూడా వడ్లను శుభ్రపర్చి తీసుకురావాలని, హమాలీలు కూడా రైతులు తీసుకువచ్చిన పంటను కాంటాలు పెట్టి అండగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, వడగండ్ల వానలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులను కాపాడుకునే కార్యక్రమంలో కల్లాల ఇంఛార్జీలు శ్రద్ధ చూపించాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, కాబట్టి ఒకరికొకరు సమన్వయంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. రైస్ మిల్లర్లతో ఏదేని ఇబ్బంది వస్తే వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి చూసుకుంటామని, మనకు పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఉన్నారని, ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటారని అన్నారు. ఖానాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆరుగాలం శ్రమించి వరి ధాన్యం పండించిన రైతులను అగ్రభాగాన నిలపడమే తమ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సహకారంతో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకుంటామని తెలిపారు. కాకర్లపల్లి సెంటర్ ను ఎంపిపి కొండ శంకర్, గోపాల్ పూర్ కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సూరయ్యపల్లి సెంటర్ రైతుబంధు అధ్యక్షులు ఆకుల కిరణ్, ప్రారంభించారు. ముందుగా ఎక్లాస్ పూర్ సెంటర్ ప్రారంభోత్సవానికి వచ్చిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కు సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, జెడ్పీటీసీ తగరం సుమలత-శంకర్ లాల్, సర్పంచులు చెన్నవేన సదానందం, పుట్ట వెంకటమ్మ-రామయ్య, కెక్కర్ల సునీత, భీముని పుష్ప-వెంకటస్వామి, కన్నెబోయిన పద్మ-కొమురయ్య, ఎంపిటీసీ తొంబురపు సుజాత-తిరుపతి, ఏఎంసి డైరెక్టర్లు గొబ్బూరి వంశీ, ఉడుత లింగయ్య, జంజర్ల లింగయ్య, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్, సిఈఓ మామిడాల అశోక్ కుమార్, ఆర్ ఐ త్రివేణి, నాయకులు మంథని లక్ష్మణ్, వేల్పుల గట్టయ్య, లొడారి రాములు, రాదండి శంకర్, అమ్మకుంటి మల్లేష్, పుట్ట శంకరయ్య, కొప్పుల రాజయ్య, మంథని విజయ్ కుమార్, కోరవేన శ్రీనివాస్, వార్డు సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నల్గొండ సభను విజయవంతం చేయండి

**హైదరాబాద్**

టీపీసీసీ ఆధ్వర్యంలో నల్గొండలో ఈ నెల 21వ తేదీన నిర్వహించతలపెట్టిన విద్యార్థి, నిరుద్యోగ నిరసన సభకు విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు పెద్దఎత్తున తరలిరావాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు పేపర్ లేకేజ్ పోరాట కమిటీ ఛైర్మన్ మల్లు రవి పిలుపునిచ్చారు. ఈ విషయమై ఆయన బుధవారం నాడు ఒక ప్రకటన చేస్తూ రాష్ట్రంలో నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని పేపర్ లీక్ లతో పరిపాలన అద్వాన్నంగా మారిందని అన్నారు. పేపర్ లీక్ విషయం లో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే అనేక ఉద్యమాలు చేసిందని గవర్నర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు డీజీపీ, ఈడీ లకు కూడా ఫిర్యాదు చేశామని అన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్, ధర్నా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 21న నల్గొండలో జరిగే నిరసన సభకు పెద్దఎత్తున తరలివచ్చి ప్రభుత్వ మెడలు వంచి యువతకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయాలని అన్నారు..

# డా.శ్రీహరిరావు హత్య కేసులో జిల్లా ఎస్పీ కి బుద్ధప్రసాద్ విజ్ఞప్తి

**విజయవాడ**



అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన డా. శ్రీహరి రావు హత్య కేసులో నేటివరకు ఎలాంటి పురోగతి లేనందున, వెంటనే గూగుల్ టెక్ అవుట్ పద్ధతి ద్వారా విచారణ సాగించి నిందితులను గుర్తించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ జిల్లా ఎస్పీ జాషువాకు విజ్ఞప్తి చేశారు. అవనిగడ్డ గ్రామానికి చెందిన సుప్రసిద్ధ వైద్యులు డా. శ్రీహరిరావు 2020 నవంబర్ 28 న దారుణంగా హత్యకు గురయ్యారని, 26 నెలల క్రితం ఈ హత్య జరిగితే నేటివరకు కేసును ఛేదించలేదని, అసలు కేసు దర్యాప్తులో ఉన్నదో లేక మూసివేశారో తెలియని పరిస్థితి నెలకొందని బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. డా. శ్రీహరిరావు ను దొంగలు హత్య చేశారో, వ్యాపార భాగస్వాములు హత్య చేశారో, బంధువులు హత్య చేశారో తెలియక ప్రజలు రకరకాలుగా ఊహాగానాలు చేస్తున్నప్పటికీ, కేసు విషయమై పోలీసు వారు ఎలాంటి వివరణ ఇవ్వలేదని బుద్ధప్రసాద్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయ్ వై ఎస్ వివేకానంద రెడ్డి హత్య రాష్ట్రంలో ఎంత సంచాలనాత్మకం అయిందో, డా.శ్రీహరి రావు హత్య దివిసీమ ప్రాంతంలో అంత సంచల నాత్మకం అయిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని వై ఎస్ వివేకానంద రెడ్డి హత్యలో ఉపయోగించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అయిన గూగుల్ టేక్ అవుట్ పద్ధతి ద్వారా విచారణ చేసి హంతకులను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డా.శ్రీహరి రావు హత్య కేసుకు సంబంధించిన చిక్కుముడిని విప్పడానికి ఉన్న అన్ని అవకాశాలను పోలీస్ శాఖ వారు ఉపయోగిం చుకుని, నిందితులను గుర్తించి పోలీస్ శాఖ పట్ల ప్రజలకు భరోసా, గౌరవ ప్రతిష్టలు కల్పించాలని ఆయన కోరారు.

# జనాభా ఆధారంగా ఓబీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలి

**కేంద్రం ఓబీసీ జనాభా లెక్క తేల్చాలి -**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు**

**గుజ్జ సత్యం**

**హైదరాబాద్ :**

దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ జనాభా లెక్కలను కేంద్రం తేల్చాలని, జనాభా ఆధారంగానే వారికి రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని జేడీ(యూ), ఆర్జేడీ, బీఎస్పీ, డీఎంకే సమాజ్వాదీ పార్టీ లాంటి పార్టీలు ఇప్పటికే గట్టిగా డిమాండు చేస్తుండగా.. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు స్వరాన్ని మరింత పెంచాయని గుర్తు చేశారు. అట్టడుగువర్గాలకు కావాల్సింది కల్లబొల్లి కబుర్లు కాదని.. ఆర్థిక, రాజకీయ అధికారమని నొక్కి చెప్పారు. ఇందుకోసం 50శాతం కోటా పరిమితి తొలగించి, జనాభా ఆధారంగా ఓబీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కులగణన కోరుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే ప్రధాని మోదీకి లేఖ రాశారని, కులగణన చేయాలన్న కాంగ్రెస్ పార్టీ విధానాన్ని మరోసారి పునరుద్ఘాటించడం హర్షణీయం అన్నారు. మిగతా విపక్ష సభ్యులతో కలిసి తన సహచరులు ఈ విషయాన్ని గతంలో పార్లమెంటు ఉభయ సభల్లో పలుమార్లు డిమాండ్ చేశారని లేఖలో ఖర్గే చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కులగణన వివరాలు లేకపోతే అర్థవంతమైన సామాజిక న్యాయం, సాధికారత కార్యక్రమాలు అసంపూర్ణంగా ఉంటాయని తెలిపారు. 2021లో జనగ ణన నిర్వహించాల్సి ఉన్నా.. ఇంతవరకు ఆ పని పూర్తి కాలేదని గుర్తుచేశారు. చివరిసారిగా యూపీఏ ప్రభుత్వ హయాంలో 2011-12 సామాజిక, ఆర్థిక కులగణనలో 25 కోట్ల కుటుంబాలను భాగస్వామ్యం చేసినట్లు తెలిపారు. కొన్ని కారణాల వల్ల ఆ జాబితా విడుదల కాలేదని.. 2014లో అధికారం చేప ట్టిన బీజేపీ కూడా ఆ విషయాన్ని విస్మరించిందని పేర్కొన్నారు. తక్షణమే జనగణన జరిపి సమగ్ర కులగణనను అందులో అంతర్భాగం చేయాలని డిమాండ్ చేశారు.నేడిక్కడ మీడియా సమావేశం లో మాట్లాడుతూ కులగణనను జేడీ(యూ) తొలి నుంచీ సమర్థిస్తూ వస్తోందని, కులగణనకు అనుకూలంగా సీఎం నీతీశ్ కుమార్ నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో బిహార్ లోని భాజపా సానుకూలంగా స్పందించడం గమనార్హం అన్నారు. దేశవ్యాప్తంగా కులగణనకు పెరుగుతున్న డిమాండ్లను కేంద్రం పట్టించుకోవాలని పేర్కొన్నారు. తమిళనాడు కులగణన కోరుతుందని, బిహార్ అడుగుతోందని, కానీ భాజపా ఎందుకు పారిపోతోందని ప్రశ్నించారు. ఆరెస్సెస్ భావజాలమే ఇందుకు కారణమని విమర్శించారు. భాజపా మాతృసంస్థ ఆరెస్సెస్ తన 97 ఏళ్ల చరిత్రలో సంస్థ పగ్గాలు ఎన్నడూ దళితులకు, వెనకబడిన వర్గాలకు ఇవ్వలేదన్నారు. అలాంటి వారు కులగణన ఎందుకు చేస్తారని గుజ్జ సత్యం విమర్శించారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటు పల్లి సురేశ్, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు బిళ్ళ పండరినాథ్, మంగళపల్లి రమేశ్, జయరాజ్ , వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూరు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నుంచి ప్రాణహాని

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ దామోదర్ రెడ్డి

**కామారెడ్డి**

ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నుంచి తనకు ప్రాణ హాని ఉందని అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు సామ దామోదర్ రెడ్డి మీడియా ముందు ఆందోళన వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సతీమణి మహేశ్వరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి రమేష్ లతో కలిసి మాట్లాడారు. 2016 సంవత్సరంలో కొంపల్లి లో తనకు భారీ కమర్షియల్ కాంప్లెక్స్ కట్టిస్తానని నమ్మించి శంకర్ పల్లి లోని పలు సర్వే నెంబర్లు గల 113 ఎకరాల తన స్థలాన్ని మోసపూరితంగా అతని పేరు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఆరోపించారు. దీంతోపాటు మరో 65 ఎకరాల స్థలాన్ని ప్రైవేటు గూండాలచే తన ఆధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. తన స్థలంలోకి ప్రవేశించకుండా ప్రవేట్ వ్యక్తులచే అడ్డు తగలడమే కాక మరోమారు వస్తే లారీలతో గుద్ది చంపేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆయన మీడియా సాక్షిగా ఆరోపించారు. అదే ప్రాంతంలోని తన తండ్రి పేరు పై ఉన్న ఫంక్షన్ హాల్ను సైతం కబ్జా చేశారని వాపోయారు. చివరకు ఆ ప్రాంతంలోని ఆలయాన్ని సైతం వదల్లేదని మండిపడ్డారు. ఈ విషయంపై స్థానిక పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. దీంతో అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్సీ కవిత, ఎర్రబెల్లి దయాకర్ రావు వంటి వారి వద్దకు వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని విన్నవించగా జీవన్ రెడ్డికి వివాదాలు లేకుండా చూసుకోవాలని హెచ్చరించినా పద్ధతి మార్చుకోలేదని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే స్పందించి తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకోకపోతే జీవన్ రెడ్డి నుంచి తనకు తన కుటుంబానికి ప్రాణహాని తప్పదని కన్నీరు పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్ స్పందించకపోతే త్వరలో గవర్నర్ ను కలిసి తన పరిస్థితిని విన్నవించుకుంటానని చెప్పారు.

# కొండ సమస్యను పరిష్కరించాలని దళితుల ధర్నా

**గోనెగండ్ల**

మండల కేంద్రం, ఎస్సీ కాలనీలో గత 11 రోజుల క్రితం నర్సప్ప కొండ పగిలి దళితులను భయభ్రాంతులకు గురి చేస్తున్న నర్సప్ప కొండను సంపూర్ణంగా తొలగించాలని కోరుతూ కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని నరసప్ప కొండ నుండి ఎర్రని ఎండని సహితం లెక్కచేయకుండా ర్యాలీగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి కరుణాకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ పగిలిపోయి 11 రోజులైనా అధికారుల మాటలు తప్ప చేతలు ప్రారంభం కాలేదని వారు మండిపడ్డారు. 6000 నుండి 8000 టన్నుల బరువు ఉండే కొండ ఒక్కసారి చిద్రం అయితే చుట్టుపక్కల అర కిలోమీటర్ విస్తీర్ణం వరకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని తెలిసినా.. కొండను తొలగించేటువంటి పనులు ఇప్పటికీ ప్రారంభించలేదన్నారు. పది రోజుల క్రితం పగిలిన కొండ ఇంచు నుండి ఆరు ఇంచుల వరకూ పగులు విస్తీర్ణం పెరిగిందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత మాటలు చెప్పడం కాకుండా, దళితుల ప్రాణా లకు రక్షణ కల్పించాలన్నారు. వెంటనే పనులు ప్రారంభించక పోతే, సోమవారం దళితులతో కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో స్థానిక దళితులు మునెప్ప, రాజు, ఎస్తేరమ్మ, ఎరుకలి ఉలిగమ్మ, నాగరాజు, నాగప్ప, నడిపి బతకన్న, గంజి రోగన్న, నరసింహుడు, రంగమ్మ, హనుమక్క తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్ ను పరిశీలించిన డీసీపీ

**నందిగామ**

నందిగామ పోలీస్ స్టేషన్ ను నూతన డిసిపి వేజెండ్ల అజిత బుధవారం నాడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లాకు నూతనంగా డీసీపీగా విధులకు హాజరై మొట్టమొదటిసారిగా నందిగామ పోలీస్ స్టేషన్ వచ్చిన అమెకు ఎ.సి.పీ నాగేశ్వరరెడ్డి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. తనిఖీలలో భాగంగా పలు రికార్డులను పరిశీలించారు. క్రైమ్ రేట్,పలు కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించిసంతృప్తి వ్యక్తంచేసి పలు సూచనలు ఇచ్చారు.

# సమాచారం లేదు-ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నల్గొండ**

ఎల్లుండి నల్లగొండలో జరిగే నిరుద్యోగ కార్యక్రమం పై ఎలాంటి సమాచారంలేదని ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రియాంక కార్యక్రమం హైద్రాబాదులో ఎప్పుడుంపెట్టినా తమ వంతు బాధ్యతగా విజయవంతం చేస్తాం. అయితే ఈ కార్యక్రమానికి పిలుపు లేనప్పుడు ఏపా వెళతామని అన్నారు. సభ గురించి మీడియా ద్వారానే సమాచారం తెలిసిందని అయన అన్నారు.

# కైరుప్పలలో లోకేష్ పాదయాత్ర

**కర్నూలు**



కర్నూలు జిల్లా ఆలూరు నియోజక వర్గం, కైరుప్ప లలో నారా లోకేష్ యువగళం పాద యాత్ర బుధవారం కొనసా గింది. స్థానిక మహి ళలు, రైతులు. పార్టీ నేతలు, కార్యకర్తలు అయన ఘన స్వాగతం పలికారు. నకిలీ విత్తనాలతో నష్టపోతున్నామని లోకేష్ కు రైతులు తమ బాధ చెప్పుకున్నారు. చిరు వ్యాపారులు తమకు విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయన్నారు.లోకేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక నకిలీ విత్తనాలు సరఫరా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, విద్యుత్ ఛార్జీలను నియంత్రిస్తామని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మసీదులలో ఇఫ్తార్ విందు

**నంద్యాల**

ఈనెల 12వ తేది నుండి 17 వ తేది వరకు వారం రోజులలో నంద్యాల పట్టణం లోని 82 మసీదు లలో ముస్లిం సోదరులకు శిల్ప సేవ సమితి ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేసారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరికీ ఇఫ్తార్ విందును అందించిన ఎమ్మెల్యేకు పట్టణంలోని మసీదులకు చెందిన ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ అల్లా ఆశీస్సులు ఎమ్మెల్యేపై, కుటుంబ సభ్యులపై ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు ముస్లిం మత పెద్ద రసూల్ ఆజాద్ మాట్లాడుతూ... ప్రపంచ మానవాళికి భగవంతుడు ప్రసాదించిన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఏర్పాటు చేయడం ఇది ఒక భగవత్ కార్యక్రమం అన్నారు. పట్టణంలోని 82 మసీదులలో వేలాదిమంది ముస్లిం సోదరులకు ఇఫ్తార్ దావత్ అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకుల సంయుక్త సహకారంతో పవిత్ర కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రంజాన్ మాసంలో ఉపవాసం లేని వారు ఒకరికి ఇఫ్తార్ ఇవ్వాలనేది ఉందని, అలాంటిది వేలాదిమంది ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఎమ్మెల్యేకు వేలాది మంది ఉపవాసంలో ఉన్న వారి యొక్క శుభాలు కలగాలని ఆ అల్లా దీవెనలు ఎమ్మెల్యే పై, కుటుంబ సభ్యులపై ఉండాలని, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఆయా మసీదుల మత పెద్దలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సమాజ పరిజ్ఞానం కూడా ఉండాలి

**హైదరాబాద్.**

నిజాం జాగిర్దార్ జమిందార్ల ఆగడాలను దొడ్డి కొమురయ్య ఎదుర్కొన్నారు. ఇవాళ తెలంగాణ సమాజం ఈ నెలలో వారిని కూడా గౌరవించుకునే అవకాశం దక్కింది. సంస్కరణలకు తొలి గురువుగా ఉన్న వ్యక్తి జ్యోతిరావు పూలే. బడుగు వర్గాల చరిత్ర గురించి సత్య శోధక్ సమాజం అనే సంస్థ ద్వార చెప్పిన వ్యక్తి జ్యోతిరావు పూలే. మానత్వం రావాలంటే వర్గ పోరాటాలు తప్పవని, కుల సమాజం పోవాలంటే అందరూ సమానత్వంతో పని చేయాలి. కుల రహిత సమాజం కోసం అందరం కలసి కట్టుగా పని చేయాల్సిన అవసరమని అన్నారు. స్త్రీ విద్య కోసం కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. సమాజాన్ని విశ్లేషించి సమాజంలో ఉన్న భావజాలం గురించి అనేక రకాల పుస్తకాలు కూడా రాసిన వ్యక్తులు మహనీయులు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థాపించిన బీసీ గురుకుల పాఠశాలలు అన్ని జ్యోతిరావు పూలే పేరు పెట్టుకున్నాం. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు అగ్రకుల పేద బిడ్డలు కూడా విదేశీ విద్య కోసం ఓవర్సీస్ ఓవర్సీస్ స్కాలర్షిప్ లు ఇస్తూ ప్రోత్సహిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా విగ్రహాలు ఉన్నాయి అంటే అది బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాలని. 47 దేశాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరిగాయి. విద్య ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధిస్తామనే సంకల్పంతో అంబేద్కర్ ముందుకెళ్లారు. అంబేద్కర్ కి మొట్టమొదటి డాక్టరేట్ అందించిన విశ్వవిద్యాలయం మన ఉస్మానియా విశ్వవిద్యాలయం. అణగారిన వర్గాల పట్ల, వారికి జరుగుతున్న అవమానాల పట్ల స్పందించిన వ్యక్తి అంబేద్కర్. భారతదేశ ఆర్థిక వ్యవస్థ పైన కూడా అనేక రకాల పుస్తకాలు రాశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే భారతదేశ పరిపాలన నడుస్తుంది. ఎస్సీ ఎస్టీ సోదరులకు రిజర్వేషన్లు ఉన్నాయి అంటే బాబాసాహెబ్ కృషి ఫలితమే. కష్టనష్టాలు ఎదురైనా మన సంకల్పం అనేది స్పష్టంగా ఉండాలని చెప్పిన వ్యక్తి అంబేద్కర్. విషయ పరిజ్ఞానమే ముఖ్యం కాదు సమాజ పరిజ్ఞానం కూడా ఉండాలి విద్యార్థులకు. హైదరాబాద్ లో 127 అడుగుల విగ్రహం పెట్టి నివాళు లర్పించడం తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు , ప్రిన్సిపల్ చింత సాయిలు, ప్రొఫెసర్లు బి పరమేష్, రమేష్ ,బసవరాజు, శ్రీను నాయక్, ప్రభాకర్ రెడ్డి, అజిత్, జ్యోతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఐలయ్య, ధీరజ్ ,రేణుక, దుర్గ, రాంరెడ్డి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బైకు దొంగ అరెస్టు

**మదనపల్లె**

మదనపల్లె పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలను చోరీ చేస్తున్న నిందితుడ్ని అరెస్టు చేసినట్లు డీఎస్పీ కేశప్ప తెలిపారు. నేడు మదనపల్లె టుటౌన్ పోలీస్టేషన్ నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ద్విచక్రవాహనాలు వరుసగా చోరీ అవుతుండటంతో జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదేశానుసారం రెండో పట్టణ సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ చంద్రశేఖర్ తో పాటు కొంతమంది సిబ్బందిని ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం వారపుసంత కావడంతో ఆర్టీసీ బస్టాండు వద్ద వాహనాలు తనిఖీ ముమ్మరం చేశామన్నారు. అందులోనూ ఇదే మార్గంలో సంతకు వెళ్లే వారు ఉండటంతో తనిఖీ నిర్వహిస్తుండగా గుర్రంకొండ మండలం సంఘ సముద్రం పంచాయతీ కొత్తపల్లె గ్రామానికి చెందిన పఠాన్ నూర్ మహమ్మద్ పోలీసు సిబ్బందిని చూసి తప్పించుకుని వెళ్తుండగా పట్టుకున్నారన్నారు. అతను వెళ్తున్న ద్విచక్రవాహనం చోరీ చేసిందిగా గుర్తించి విచారించగా అతను ద్విచక్రవాహనాలు చోరీ చేస్తున్నట్లు గుర్తించారన్నారు. నిందితుడైన నూర్మహమ్మద్ను విచారించగా మదనపల్లె పట్టణంలోని దేవళంవీధికి చెందిన షేక్ సైషా ఆలీ ప్రధాన నిందితుడని అతను ద్విచక్రవాహనాలు చోరీ చేసి తనకు తెచ్చి ఇస్తుంటాడని ఆ వాహనాలను ఎవరికి తెలియకుండా అమ్మి డబ్బు ఇచ్చి కమిషన్ తీసుకుంటానని తేలిందన్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు గుర్రంకొండ మండలంలోని కొత్తపల్లె సమీపంలో ఉన్న అటవీప్రాంతంలో దాచి ఉంచిన 14 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

## కాకినాడలో ఐకాస ధర్నా

**కాకినాడ**

పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ అమరావతి జె.ఎ.సి. అధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఎ.పి. జె.ఎ.సి. అమరావతి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్ర సమయంలో ఉద్యోగస్తులకు ఎన్నో హామీలు ఇచ్చారని ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సి.పి.ఎస్. రద్దు చేస్తామని అన్నారన్నారు. కానీ ఎక్కడ అమలు చేయలేదని వాపోయారు. 11వ పి.ఆర్.సి. ప్రతిపాదించిన స్కేల్సును బయటపెట్టాలని, పెండింగ్లో ఉన్న 4 డి.ఎ.ల అరియర్స్ను చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి.త్రినాథ్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పద్మనాభం, ఉద్యోగులు, పెన్షనర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కుకు కేఏపాల్ మద్దతు

**విశాఖపట్నం**

విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏపాల్ కీలక వ్యాఖ్యలు చేశారు.తన ఆస్తులు అమ్మైనా సరే విశాఖ స్టీల్ ప్లాంట్ సంరక్షణ కోసం పోరాడుతానని విశాఖలో ప్రకటించారు .సిబిఐ మాజీ జేడి లక్ష్మీనారాయణతో కలసి మీడియా తో మాట్లాడుతూ మోదీ , అమిత్ షా దేశాన్ని అదాని, అంబానికి కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఏపీకి ఇస్తామన్న హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌పరం చేసేందుకు అన్ని పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌పరం ఆపాలని రెండేళ్ల క్రితమే లేఖ రాశానట్లు చెప్పారు. అమెరికన్ ఫండ్‌ను నేరుగా అనుమతిస్తే.. కేంద్ర ప్రభుత్వానికి తానే ఫండ్ ఇస్తానని... స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. కేంద్రానికి ఇష్టం లేకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మేయాలన్నారు .అనంతరం సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం 300 మెట్రిక్ టన్నుల స్టీల్ డిమాండ్ ఉందని, అయితే 8వేల మంది నిర్వాసితులకు న్యాయం జరగాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ కంపెనీగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అదే విధంగా స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడం కోసం అందరితో కలిసి పోరాటం చేస్తానన్నారు.

## భక్తి శ్రద్ధలతో జాగారం

**గూడూరు**

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని హై స్కూల్ రోడ్ లో ఉన్న జామియా పెద్ద మసీదులో మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధలతో జాగారం కార్యక్రమం నిర్వహించారు . రంజాన్ మాస దీక్షలో భాగంగా నిర్దేశించిన ప్రత్యేక రోజుల్లో జాగారం కార్యక్రమం ఆనవాయితీగా వస్తుంది . ఈ క్రమంలో మత పెద్దల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పెద్ద మసీదులో జాగారం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు . పెద్ద సంఖ్యలో ముస్లింలు జాగారం ప్రత్యేక ప్రార్థన లలో పాల్గొన్నారు.

## కమ్మేసిన పొగ మంచు

**గూడూరు**

తిరుపతి జిల్లా గూడూరు పట్టణాన్ని బుధవారం ఉదయం పొగ మంచు కమ్మేసింది . వాతావరణంలో మార్పులు కారణంగా పొగ మంచు ఏర్పడిందని పట్టణ ప్రజలు భావిస్తున్నారు సాధారణంగా డిసెంబర్ జనవరి నెలలో పొగ మంచు ఏర్పడుతుంది అయితే మండు వేసవిలో ఏప్రిల్ నెలలో పొగ మంచు ఏర్పడడం పట్టణ ప్రజలకు కొత్త అనుభూతిని కలిగించింది అయితే వాహనాలు నడిపే వాహనదారులు మాత్రం చాలా ఇబ్బందులు పడ్డారు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో వాహనాలకు లైట్లు వేసుకొని నెమ్మదిగా వాహనాలను నడిపారు

# నియోజకవర్గం వెళ్లకుండా ప్రచారం చేసుకోండి

**బెంగళూరు :**

కర్ణాటక ఎన్నికల సంగ్రామానికి సమయం ఆసన్నమైంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల జాబితా విడుదల చేస్తున్నాయి. ఈ క్రమంలోనే కర్ణాటకలోని ఓ కోర్టు షాకింగ్ తీర్పు వెలువరించింది. ఓ అభ్యర్థికి సంబంధించిన కేసులో తీర్పు ఇచ్చిన కోర్టు.. సదరు అభ్యర్థి పోటీ చేస్తున్న నియోజకవర్గంలో అడుగు పెట్టడానికి వీల్లేదంటూ సంచలన తీర్పు ఇచ్చింది. కోర్టు ఇచ్చిన ఆ తీర్పు ఇప్పుడు కర్ణాటకలో హాట్ టాపిక్ గా మారింది. అయితే కోర్టు ఆ అభ్యర్థిని ఎందుకు తన నియోజకవర్గానికి వెళ్లనివ్వడం లేదు అనే వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో ధార్వాడ్ నియోజకవర్గంలో నుండి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు వినయ్ కులకర్ణి. ఆయన మాజీ మంత్రి కూడా. అయితే తను ఓ కేసులో నిందితుడుగా ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు యోగేశ్ గౌడ హత్య కేసులో నిందితుడు వినయ్ కులకర్ణి. అందుకే ధర్మాసనం వినయ్ కులకర్ణి ధార్వాడ్ లో పర్యటించేందుకు అనుమతి ఇవ్వలేబీజేపీ జిల్లా అధ్యక్షుడు యోగేశ్ హత్య కేసులో వినయ్ కులకర్ణి నిందితుడు కావడంతో ఆయన ధార్వాడ్ లోకి ప్రవేశించకుండా దేశ అత్యున్నత ధర్మాసనం సుప్రీం కోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నేపథ్యంలో ధార్వాడ్ ను సందర్శించేందుకు అనుమతి ఇవ్వాలంటూ ఆయన చేసిన విజ్ఞప్తిని గత వారం మరోసారి అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. ఈమేరకు స్థానిక కోర్టులో అప్పీలు చేసుకోవాలని సూచించింది. దీంతో వినయ్ కులకర్ణి.. కర్ణాటక ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. తనను ధార్వాడ్ నియోజకవర్గానికి అనుమతించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం వినయ్ కులకర్ణి అప్పీలును కొట్టేసింది.ధార్వాడ్ నియోజకవర్గంలోకి అడుగు పెట్టేందుకు కోర్టు అనుమతి నిరాకరించింది. 2016లో జిమ్ వెలుపల బీజేపీ జిల్లా అధ్యక్షుడు యోగేశ్ గౌడను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. ఈ కేసులో విచారణ తర్వాత మాజీ మంత్రి వినయ్ కులకర్ణి పేరును కూడా చేర్చారు పోలీసులు. ఈ కేసులో వినయ్ కులకర్ణి అరెస్టు కూడా అయ్యారు. కొన్ని రోజుల పాటు జైలులో కూడా ఉన్నారు. ఆ తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. అంతకు ముందు వినయ్ కులకర్ణి.. శిగ్గావ్ నుండి కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైపై పోటీ చేస్తారని మొదట్లో వార్తలు వచ్చాయి. అయితే ఆఖరికి వినయ్ కులకర్ణి ధార్వాడ్ నుండి కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగారు. అయితే యోగేశ్ హత్య కేసులో వినయ్ కులకర్ణి నిందితుడిగా ఉండటం వల్ల ఆయనను ధార్వాడ్ నియోజకవర్గంలో ప్రవేశించేందుకు కోర్టు అనుమతి నిరాకరించింది. కర్ణాటక శాసనసభకు మే 10వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. మే 13వ తేదీన ఫలితాలు వస్తాయి. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. జేడీఎస్ పార్టీ నాయకులు కూడా జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఒక పార్టీ నుండి ఇంకో పార్టీలోకి చేరికలు, ఒక పార్టీపై మరో పార్టీ విమర్శలు, ఆరోపణలు ప్రత్యారోపణలతోరాజకీయాలు వాడివేడిగా సాగుతున్నాయి.

# ఒకే పార్టీలో ఉన్నా... మారని వైఖరి

**వరంగల్ :**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేకత ఉంది. ఎస్టీ రిజర్వుడు స్థానమైన ఈ సెగ్మెంట్‌లో అదే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు నేతల మధ్య రాజకీయ వైరం మూడు దశాబ్దాలకు పైగా సాగుతోంది. ప్రస్తుతం ఆ ఇద్దరు అధికార పార్టీలోనే ఉన్నా రాజకీయ వైరం మాత్రం తగ్గడంలేదు. తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మధ్య అధిపత్యపోరు తార స్థాయికి చేరిందట.ఒకప్పుడు సత్యవతి రాథోడ్ టీడీపీ నుంచి, రెడ్యానాయక్ కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రత్యర్థులుగా తలపడ్డారు. 1989 నుంచి 2018 వరకు డోర్నకల్ నియోజకవర్గానికి ఏడుసార్లు ఎన్నికలు జరగ్గా.. ఆరు విడతలు రెడ్యానాయక్ ఎమ్మెల్యే అయ్యారు. మూడుసార్లు సత్యవతి రాథోడ్‌తో తలపడ్డారాయన. తెలంగాణ ఉద్యమ సమయంలో టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సత్యవతి రాథోడ్ 2013లో బీఆర్ఎస్‌లో చేరి 2014లో ఆ పార్టీ అభ్యర్థిగా రెడ్యానాయక్‌పై పోటీచేశారు. ఆ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రెడ్యా విజయం సాధించి తర్వాత బీఆర్ఎస్ గూటికే చేరిపోయారు. 2018లో బీఆర్ఎస్ టిక్కెట్ ఆశించి భంగపడ్డ సత్యవతి రాథోడ్‌కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు కేసీఆర్. ఆ తర్వాత కొద్ది నెలలకే తొలి గిరిజన మహిళా మంత్రిగా క్యాబినెట్‌లో బెర్త్ ఇచ్చారు. అదే సమయంలో సీనియర్ ఎమ్మెల్యే అయిన రెడ్యానాయక్‌ను షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీకి ఛైర్మన్‌గా నియమించారు.గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఎవరికి ఎవరూ తీసిపోమన్నట్టు వ్యవహరిస్తున్నారట. డోర్నకల్ మీద పట్టు బిగించేందుకు ఎవరి రేంజ్‌లో వారు ప్రయత్నిస్తున్నారట. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న రెడ్యా సందర్భం వచ్చినప్పుడల్లా? సత్యవతి రాథోడ్ టార్గెట్‌గా విమర్శలు చేస్తున్నారట. మంత్రి వచ్చే ఎన్నికల్లో డోర్నకల్ నుంచి టికెట్ ఆశిస్తుండడంతో ఇద్దరి మధ్య గ్యాప్ మరింత పెరిగిందట. మూడుసార్లు డోర్నకల్ నుంచి పోటీచేసి ఒక్కసారే గెలిచిన సత్యవతి నాలుగోసారి మంత్రి హోదాలో అక్కడి నుంచే తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటున్నారట. దీంతో ఆమెకు చెక్‌పెడుతూ రెడ్యా ఇప్పటి నుంచే జాగ్రత్త పడుతున్నారట. ఇద్దరు నేతల మధ్య పేలుతున్న మాటల తూటాలు స్థానికంగా బీఆర్ఎస్ కేడర్‌ని కంగారు పెడుతున్నాయట. అధిష్టానం ఆదేశిస్తే డోర్నకల్ నుంచి పోటీకి సిద్ధమని మంత్రి హైదరాబాద్‌లో చెప్పడం, సీటు కోసం గుంటనక్కలు కాచుకుని ఉన్నాయని రెడ్యా కా=మెంట్ చేయడం లాంటివి నియోజకవర్గంలో సమ్మర్ హీట్‌కంటే ఎక్కువగా సెగలు పుట్టిస్తున్నాయట. కొందరు నా చావు కోసం ఎదురు చూస్తున్నారని ఇటీవల ఒక ఆత్మీయ సమావేశంలో ఆయన చెప్పడం మరింత కాక రేపింది. మొత్తంగా చూస్తే? డోర్నకల్ బీఆర్ఎస్ సీటు కోసం సిగపట్లు ఇప్పటి నుంచే మొదలయ్యాయి. ఎవరి స్థాయిలో వాళ్ళు అధిష్టానం దగ్గర పట్టున్న నేతలే కావడంతో?ఫైనల్‌గా ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ పెరుగుతోంది.

# పచ్చదనం పెంపు కోసం కార్యాచరణ రూపొందించాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**హైదరాబాద్:**

రానున్న హరితహారంలో నీటి పారుదల శాఖ భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పచ్చదనం పెంపు కోసం కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. హరితహారం సన్నాహకాలు, ఏర్పాట్లపై సంబంధిత శాఖలు, ఉన్నతాధికారులతో బీఆర్ కే భవన్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ముఖ్యమంత్రి సూచన మేరకు నీటి పారుదల శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని తెలిపారు. చక్కటి పచ్చదనం పెంపుతో పాటు, సమీప గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సీజన్, ఫల సహాయం అందేలా సంపద వనాలను



సృష్టించాలని సాగునీరు, పంచాయితీ రాజ్, అటవీశాఖ అధికారులను చీఫ్ సెక్రటరీ కోరారు. మూడు శాఖల క్షేత్ర స్థాయి అధికారులతో జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, స్థల పరిశీలన, స్థానికంగా అనుకూలతలు కలిగిన చెట్ల జాతులను గుర్తించాలని, మొక్కలు నాటిన తర్వాత వాటి రక్షణ చర్యలపై కూడా ముందస్తు ప్రణాళిక ఉండాలని సూచించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల దగ్గర, కాలువల వెంట ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించటంతో పాటు, రక్షణ చర్యలు చేపట్టి, అన్ని కాలువల వెంట ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న చోట బ్లాక్ ప్లాంటేషన్ చేపట్టాలని సమీప గ్రామాల ప్రజలు, రైతుల సహకారం కూడా తీసుకోవాలని తెలిపారు. ఒక సారి పెట్టిన మొక్కలు, మంచి ఎదుగుదలతో పెరిగేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంటుందని అన్నారు. ఇప్పటిదాకా శాఖ పరిధిలో ప్రాంతాల వారీగా ప్రణాళికాబద్ధంగా రానున్న హరితహారంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని చీఫ్ సెక్రటరీ సూచించారు. అటవీ భూముల్లో చేపట్టిన "హరితవనాల్లో" మొక్కలు నాటే కార్యక్రమం పురోగతిని కూడా సమీక్షించారు. రానున్న సీజన్ లో అన్ని హరితవనాల్లో టార్గెట్లు పూర్తి కావాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పీసీసీఎఫ్, హెచ్ఓఎఫ్ ఆర్.ఎం. డోబ్రియాల్, పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ ఎం. హన్మంత రావు, స్పెషల్ కమిషనర్ వీ.ఎస్.ఎన్.వీ ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముద్ర కిషోర్ యోజన ద్వారా స్వర్ణకార కుటుంబాల్లో స్వర్ణకాంతులు

**విజయవాడ :**

;ముద్ర కిషోర్ యోజన ద్వారా స్వర్ణకార కుటుంబాల్లో ఇండియన్ బ్యాంక్ స్వర్ణకాంతులు నింపిందని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావుఅన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణు మాధవ్ ఆదేశాల మేరకుఇండియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్న బి సుధారాణి ని జనరల్ మేనేజర్ గా పదోన్నతి వచ్చిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడు కర్రి రాఘవ లతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పంచుమర్తి శ్రీనివాసరావుమాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం 23 పట్టణాల్లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ముద్ర కిషోర్ యోజన ద్వారా స్వర్ణకార కుటుంబాల్లో స్వర్ణకాంతులు నింపడానికి స్వర్ణకారులకు ముడి బంగారం ద్వారా తయారీకి ఇండియన్ బ్యాంకు వారి సహకారం అభినందనీయమన్నారు. విజయవాడ జోన్లో 250 లబ్దిదారుల స్వర్ణకారులకు 12: 50 కోట్ల రూపాయలు వేగవంతంగా సాంక్షన్ చేసి ప్రస్తుతం ఉన్న కార్పొరేట్ పోటీలో స్వర్ణకారులకు అండగా నిలుస్తున్న ఇండియన్ బ్యాంకు వారికి రాష్ట్ర సంఘం తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**విజయనగరం**

విజయనగరం పట్టణం రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ కౌంటర్ వద్ద 4 బ్యాగులతో గంజయి కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి, తన వద్ద నుండి 66 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితుడి రిమాండుకు తరలించినట్లుగా విజయనగరం 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం రైల్వే స్టేషన్ రిజర్వేషన్ కౌంటరు.వద్ద ఉదయం 7 గంటల సమయంలో ఒక వ్యక్తి 4 బ్యాగులతో అనుమానస్పందగా ఉన్నారని రాబడిన సమాచారంమేరకు విజయనగరం 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు ఆదేశాలతో ఎస్ఐలు భాస్కరరావు, అశోక్ కుమార్ మరియు వారిసిబ్బంది రైల్వే స్టేషన్ రిజర్వేషన్ కౌంటరు వద్ద అనుమానాస్పందంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద ఉన్ననాలుగు బ్యాగులు తనిఖీ చేయగా, వారి బ్యాగుల్లో 66 కిలోల గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. అతనిని ప్రశ్నించగా తనపేరు మౌలాబాక్స్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం అని తెలిపాడు. నిందితుడి వద్ద నుండి 66 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని,రిమాండుకు తరలించినట్లుగా 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు ముద్దాయిలు ఉన్నారనివారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని, వారిని కూడా త్వరలో పట్టుకుంటామని సిఐ బి.వెంకటరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో 1వ పట్టణ ఎస్ఐలు భాస్కరరావు, వి. అశోక్ కుమార్, మురళీ మరియు ఇతర పోలీసు అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తిరుపతి :**

తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం చింతవరం – అల్లిపురం గ్రామాల మార్గమధ్యమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కల్లుగీత కార్మికుడు గోను వెంకయ్య అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది . చిల్లకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

ల్లకూరు మండలం అల్లిపురం గ్రామానికి చెందిన సుమారు 60 సంవత్సరాల వయస్సు కలిగిన కల్లుగీత కార్మికుడు గోనె వెంకయ్య చింతవరం నుండి స్వగ్రామమైన అల్లిపురానికి టీవీఎస్ 50 వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యంలో పుచ్చకాయల లోడుతో వస్తున్న లారీ ప్రమాదవశాత్తు టీవీఎస్ 50 వాహనాన్ని డికానడంతో వెంకయ్య తీవ్రంగా గాయపడ్డాడు . గాయపడిన ఆయనను 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు . ఆసుపత్రిలో వైద్యాధికారులు పరిశీలించి వెంకయ్య మృతి చెందినట్లు తెలిపారు . ఈ మేరకు వెంకయ్య కుటుంబ సభ్యులు చిల్లకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు

## ఆటో బోల్తా..విద్యార్థి మృతి

**రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం బిడిఎల్ చౌరస్తా వద్ద స్కూల్ పిల్లలను తీసుకువెళ్తున్న ఆటో బోల్తా పడింది. ఘటనలో అయిదవ తరగతి చదివుతున్న సంతోష్ (10) విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో మొత్తం 19 మంది విద్యార్థిని, విద్యార్థులు వున్నారు. అందులో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు సమాచారం.

## ఈత సరదా విషాదం కాకూడదు

**జగిత్యాల,**

వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఈ క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదు జిల్లా ఎస్పీ ఎగ్గిడి భాస్కర్ సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధుల జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## పాలక సభ్యులకు ఘన సన్మానం

**కోరుట్ల,**

కోరుట్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు కొన్ని రోజుల క్రితం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షునిగా బద్ది నరసయ్య, ఉపాధ్యక్షుడిగా కొంపల్లి సురేష్, ప్రధాన కార్యదర్శిగా బైరి విజయ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని బుధవారం దళిత ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి ఉన్నత చదువులు చదివి దళితులు అనేక రంగాల్లో రాణిస్తున్నారు. న్యాయ రంగంలో రాణించే న్యాయవాదులు దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి న్యాయం జరిగేంత వరకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వన తడుపుల అంజయ్య, దుంపల రాజా నరసయ్య, ముత్తయ్య, లింగారెడ్డి ,కౌన్సిలర్లు బలిజ రాజారెడ్డి ,మోర్తాడు లక్ష్మీనారాయణ, బద్ది మురళి తదితరులు ఉన్నారు

# ఇక టీచర్లకు ఫేషియల్ రికగ్నిషన్

**హైదరాబాద్ :**

సర్కారు టీచర్లు పాఠశాలలకు అటెండ్ కావడంలో తరచూ వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమల్లోకి తేనున్నది. ప్రస్తుతం అమలవుతున్న బయోమెట్రిక్ స్థానంలో ఇకపైన 'ఫేషియల్ రికగ్నిషన్' అనే కొత్త పాలసీ అమలు చేయనున్నది. ఈ విధానంతో టీచర్లు ఇకపై సరికొత్త సవాళ్లు ఎదుర్కోబోతున్నారు. ఉపాధ్యాయులు వారు పనిచేస్తున్న స్కూలు ప్రాంగణం నుంచే ప్రతిరోజూ అటెండెన్సును వారి వ్యక్తిగత మొబైల్ ఫోన్ నుంచి నమోదు చేయాల్సి ఉంటుంది. ఎలాగూ స్కూల్స్ జియోటాగింగ్ అయినందున ఆ డాటకు అనుగుణంగా టీచర్ల అటెండెన్స్ నమోదు కానున్నది. ఫిజికల్ అటెండెన్స్ రిజిస్టర్ విధానంతో చోటుచేసుకుంటున్నఅవకతవకలను నివారించడానికి ప్రభుత్వం ఈ కొత్త విధానానికి శ్రీకారం చుడుతున్నది. ముందుగా ఈ విధానాన్ని రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో అమలు చేయాలని సర్కారు భావిస్తున్నది. దీని ఆపరేషన్, వినియోగం, మ్యాపింగ్‌పై త్వరలో ప్రతి స్కూల్ నుంచీ ఆథరైజ్డ్ స్టాఫ్, నోడల్ ఆఫీసర్లకు, డిపార్టుమెంట్ అథారిటీస్, అడ్మిన్ యూజర్లకు వేర్వేరుగా వచ్చే నెలలోనే శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నది. పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడానికి ముందే టీచర్ల ఫొటోలను సెల్ఫీ ద్వారా తీసుకుని యాప్‌లో అప్‌లోడ్ చేసి వారి ఐడీ నంబరు, పనిచేస్తున్న స్కూల్, దాని యూ-డైస్ కోడ్ నంబర్ తదితరాలన్నింటినీ ఫీడ్ చేయాల్సి ఉంటుంది. యూజర్ లాగిన్, పాస్ వర్డ్, ఒకవేళ మర్చిపోతే రీసెట్ చేసే ఫెసిలిటీ కూడా యాప్‌లో ఉంది. మొబైల్ సిగ్నల్స్ సరిగా లేని మారుమూల ప్రాంతాల్లోని వారికి మాత్రం ప్రత్యేకంగా కొన్ని మినహాయింపులు ఉండనున్నాయి. ఏపీ, గుజరాత్, ఢిల్లీ, నాగాలాండ్ లాంటి రాష్ట్రాల్లో ఫేషియల్ రికగ్నిషన్ విధానం ఇప్పటికే అమలవుతున్నది. తమిళనాడులో పైలట్ ప్రాజెక్టుగా కొన్ని ఎంపికచేసిన స్కూళ్లలో అమలు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం సైతం నిర్మల్, భూపాలపల్లి జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిందని, ఫలితాలు ఆశాజనకంగా ఉన్నందున రాష్ట్రమంతటా అమలు చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధి ఒకరు తెలిపారు. అటెండెన్స్ నమోదు ప్రక్రియను, డేటాను పకడ్బందీగా విశ్లేషించడానికి ప్రత్యేక సాఫ్ట్ వేర్‌ను, కంట్రోల్ సెంటర్‌ను, వివిధ శాఖలతో సమన్వయం చేసుకునే మెకానిజాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియపై విద్యాశాఖ దృష్టి పెట్టింది. టీచర్లతో మొదలుపెట్టే ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని భవిష్యత్తులో విద్యార్థులకు, మధ్యాహ్న భోజన పథకం అమలుకు కూడా వినియోగించేలా ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచిస్తున్నది. స్కూల్ హెడ్‌తో ఉన్న సంబంధాలను అనుకూలంగా మల్చుకుని టీచర్లు పాఠశాలకు రాకుండానే.. వచ్చినట్టు మ్యానేజ్ చేస్తున్నారనే ఆరోపణలు విద్యాశాఖలో నెలకొన్నాయి. మాన్యువల్ అటెండెన్స్ విధానంలో ఉన్న ఈ లొసుగులను సవరించడానికి బయోమెట్రిక్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. టెక్నికల్ సమస్యలతో ఇది చాలాచోట్ల పూర్తిస్థాయిలో అమలు కాలేదు. ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించిన తర్వాత సంతృప్తికరమైన ఫీడ్‌బ్యాక్ రావడంతో రానున్న విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రమంతా దీనిని అమలు చేయాలని సర్కారు నిర్ణయాన్ని తీసుకున్నది .రాష్ట్రంలోని స్కూళ్లన్నీ ఇప్పటికే జియో టాగింగ్ అయినందున వాటిల్లో పనిచేస్తున్న టీచర్ల వివరాలను ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానం చేసి ఆ ప్రాంగణం నుంచి అటెండెన్స్ ఇస్తేనే ఓకే అయ్యేలా ప్రభుత్వం సాంకేతికంగా ఆలోచిస్తున్నది. టీచర్లు స్కూలుకు రాకుండానే మరో ప్రాంతం నుంచి మొబైల్ ద్వారా అటెండెన్స్ వేసినా అది వెంటనే మానిటర్ చేసేవారిని అలర్టు చేసే విధానం కూడా ఈ కొత్త మెకానిజంలో ఉండనున్నది. దీని వల్ల టీచర్లలో జవాబుదారీతనాన్ని పెంచడంతో పాటు వారి ఫిజికల్ హాజరును తప్పనిసరి చేయవచ్చున్నది ప్రభుత్వ ఆలోచన. ఫేషియల్ రికగ్నిషన్ విధానం రెండు రూపాల్లో అమలవుతుంది. ఇండివిడ్యువల్‌గా టీచర్లు వారి సొంత మొబైల్ ఫోన్లలో యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని స్కూలులోని తరగతి గతికి వెళ్లి ఆ యాప్ ద్వారా అటెండెన్స్ వేయాలి. మొబైల్ ఫోన్‌లోని ఫ్రంట్ కెమెరా ద్వారా వారి ఫేస్‌ను ఆ యాప్ రికగ్నైజ్ చేస్తుంది. అంతా సవ్యంగా జరిగిన తరవాత అటెండెన్స్ నమోదైనట్టు తేలుతుంది. ఆ స్కూలులో ఎవరెవరు ఆబ్సెంట్ అయ్యారనే వివరాలు కూడా ఆ సమయానికి తెలుస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టీచర్ల అటెండెన్స్ యాప్ ద్వారా ప్రతిరోజూ నమోదవుతుంది. మొత్తం పది సెకన్ల పాటు అటెండెన్స్ ప్రక్రియ ఉంటుంది. డ్యూటీ ముగిసిన తర్వాత వెళ్లేటప్పుడూ యాప్ ద్వారా ఆ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. మరో రూపంలో గ్రూపుగా కూడా ఆ స్కూలులో ఆథరైజ్డ్ సిబ్బంది అటెండెన్స్ తీసుకుంటారు. ఒకేసారి ఇరవై మందిని గ్రూపుగా చేర్చి యాప్ ద్వారా దీన్ని పూర్తిచేయాలి. ఒక్కోసారి అవసరమైతే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒకే రోజులో నాలుగుసార్లు కూడా టీచర్ల అటెండెన్స్ తీసుకు నేందుకు యాప్‌లో ఫెసిలిటీ ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. భవిష్యత్తులో ఈ యాప్‌లోని డేటాను ఇతర ప్రభుత్వ విభాగాలు వేర్వేరు అవసరాలకు వాడుకునే ఆలోచన కూడా ఉన్నది. త్వరలో విద్యార్థుల అటెండెన్స్ కూడా ఇదే పద్ధతిలో అమలుచేయడానికి ఇప్పుడే కసరత్తు జరుగుతున్నదని, దానికి తగినట్లుగా యాప్ డిజైన్ జరుగుతున్నదని విద్యాశాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఏపీ ప్రభుత్వం ఈ విధానాన్ని గతేడాది ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నది. రోజువారీ వాడకంలో ఎదురవుతున్న టెక్నికల్ ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తీవ్ర స్థాయిలో టీచర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీచర్లు మొదట్లో వారి వివరాలను యాప్/సాఫ్ట్ వేర్ లో నమోదు చేసిన తర్వాత ఫేస్ లో ఏమైనా మార్పులు వస్తే అటెండెన్స్ సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనేది ఉపాధ్యాయుల ఆరోపణ .తొలుత డేటా వివరాలను ఫొటోతో సహా నమోదు చేసిన తర్వాత గుండు చేయించుకోవడం, టోపీ పెట్టుకోవడం, మీసాలు గడ్డం పెంచుకోవడం లేదా తీసేయడం వంటివి జరిగినప్పుడు అటెండెన్స్ విషయంలో తేడాలొస్తున్నట్టు ఏపీ అనుభవంలో తేలింది. దీన్ని గమనంలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం వాటిని సరిచేసే తీరులో టెక్నాలజీలో మార్పులు చేయాలని భావిస్తున్నది. ఢిల్లీ సర్కారు ఉపాధ్యాయులందరికీ ఫేషియల్ రికగ్నిషన్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడాన్ని 2021 ఆగస్టు నుంచే మొదలుపెట్టింది. ఇందులోని కొన్ని సంక్లిష్టమైన అంశాలతో విభేదించిన రెండు ఉపాధ్యాయ సంఘాలు కోర్టును ఆశ్రయించాయి. గతంలో పుట్టస్వామి వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు డేటా ప్రైవసీ పాలసీపై వెలువరించిన జడ్జిమెంట్‌లోని అంశాలను ప్రస్తావించాయి. అప్పటికి రెండేండ్ల ముందు 700 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ఢిల్లీ హైకోర్టులో వివాదం నడిచింది. చివరకు విద్యార్థుల భద్రత కోసం పెట్టిన సీసీటీవీ విధానాన్ని తప్పుపట్టలేమని పేర్కొన్న హైకోర్టు ఆ ప్రాజెక్టును కంటిన్యూ చేయడానికి అనుమతించింది. ఈ అటెండెన్స్ విధానాన్ని తెలంగాణ స్టేట్ టెక్నలాజికల్ సర్వీసెస్ విభాగం తరపున థర్డ్ పార్టీకి అప్పగించాలని ప్రభుత్వం భావిస్తున్నది. దీంతో టీచర్ల వ్యక్తిగత వివరాలు, ఫొటోలు థర్డ్ పార్టీ చేతుల్లోకి వెళ్తే అవి మిస్ యూజ్ కావనే గ్యారంటీ ఏంటనే చర్చ ఉపాధ్యాయుల్లో మొదలైంది. మొబైల్ ఫోన్లలోని వివరాల ఆధారంగా వారు ఏ సమయంలో ఎక్కడికి వెళ్తున్నారు లాంటివన్నీ ప్రభుత్వం, థర్డ్ పార్టీ మానిటర్ చేయడం వల్ల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం వాటిల్లే ప్రమాదముందన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మాత్రం టీచర్ల ఫొటోలు, వీడియోలు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌లో ఎక్కడా సేవ్ కావని చెబుతున్నది. ఉపాధ్యాయుల అటెండెన్స్‌ను రెగ్యులర్‌గా మానిటర్ చేస్తూ ఆబ్సెంట్ అయినవారికి ఎప్పటికప్పుడు అలర్ట్ పంపించాలన్నదే ప్రధాన ఉద్దేశమని ఆ వర్గాలు పేర్కొన్నాయి. భవిష్యత్తులో విద్యార్థులకు కూడా ఈ విధానాన్ని అమలుచేస్తే పిల్లలు స్కూలుకు ఆబ్సెంట్ అయితే ఆ విషయాన్ని తల్లిదండ్రులకు చేరవేయడానికి దోహదపడుతుందని విద్యాశాఖ వర్గాలు వివరించాయి. ప్రస్తుతం విద్యాశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానాన్ని అమలుచేయాలని భావిస్తున్నా.. పోలీసులు మాత్రం దీన్ని చాలాకాలంగా నేర నివారణలో వినియోగిస్తున్నారు. టీఎస్ కాప్ అనే ఫెసిలిటీ ద్వారా వేలిముద్రలను, ఫేస్ డీటెయిల్స్‌ను సేకరిస్తున్నారు. 360 డిగ్రీస్ అనే పేరుతో ప్రత్యేక విశ్లేషణ కూడా జరుగుతున్నది. మహారాష్ట్ర ప్రభుత్వం కూడా 360 డిగ్రీ పేరుతో అమలుచేస్తున్నది. ఉత్తరప్రదేశ్ పోలీసు శాఖ త్రినేత్ర పేరుతో అమలు చేస్తున్నది. ఒడిశా ప్రభుత్వం స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పేరుతో రద్దీ ప్రాంతాల్లో నేరస్తులను గుర్తించడానికి గతేడాది నుంచి అమలు చేస్తున్నది. ఢిల్లీ పోలీసులు కూడా సీసీటీవీల ద్వారా ఇదే విధానాన్ని అమలు చేస్తున్నారు.

## అపరిచిత వీడియో కాల్స్ పై అప్రమత్తంగా ఉండండి

### నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి

**నంద్యాల**




జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి సైబర్ నేరాల పట్ల , సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమతంగా ఉండాలని హెచ్చరించారు.. సైబర్ నేరగాళ్ల ప్రజలను ఎలా మోసం చేస్తున్నారని ప్రజలకు తెలియజేస్తూ అప్రమతంగా ఉండాలని తెలియజేశారు. ప్రస్తుతం టెక్నాలజీ(ువఈష్ట్రనినీశ్రీనీణు) అరచేతిలోకి రావడంతో ఆన్‌లైన్ కార్యకలపాలు విపరీతంగా పెరిగిపోయాయి. అదే స్థాయిలో సైబర్ నేరాల సంఖ్య అధికమవుతూ వస్తోంది. సైబర్ నేరగాళ్లు కొన్ని పద్ధతులను ఉపయోగించి యూజర్లను మోసం చేస్తున్నారు. వీడియో కాల్ ఫ్రాడ్, సోషల్ మీడియా యప్ ల ద్వారా అందమైన యువతుల ఫోటోలు,పేర్లతో ప్రొఫైల్ క్రియేట్ చేసి వాటిని సోషల్ మీడియా ఖాతాలో ఉంచడం ద్వారా పలువురిని ట్రాప్ చేసి పరిచయం పెంచుకుంటారు. అనంతరం వీడియో కాల్ చేసి తద్వారా ఆ వీడియో కాల్ రికార్డింగ్స్ మరియు స్క్రీన్ షాట్ ఫొటోస్ ని మీకు పంపించి వినియోగదారులకు వల వేసి అందినకాడికి దోచుకుంటున్నారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి? వీటి నుంచి తప్పించుకోవడానికి ప్రతి ఒక్కరు జాగ్రతలు తీసుకోవాలలని అన్నారు.

## ఉద్యోగులెవరూ జీన్స్ టిషర్ట్‌లు వేసుకుని రావద్దు

**పాట్నా :**

బిహార్‌లోని సరన్ జిల్లాలో డిస్ట్రిక్ మెజిస్ట్రేట్ సంచలన ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులెవరూ జీన్స్, టీషర్ట్‌లు వేసుకోకూడదని తేల్చి చెప్పారు. ఆఫీస్‌లకు అలాంటి డ్రెస్‌లతో రావొద్దని స్పష్టం చేశారు. అంతే కాదు. ఆఫీస్‌లో ఉన్నంత సేపు కచ్చితంగా ఐడీ కార్డ్ వేసుకోవాలని ఆదేశించారు. ఐడీ కార్డులు వేసుకోవడం వల్ల వ్యక్తుల్ని సులభంగా గుర్తు పట్టేందుకు వీలవుతుందని చెప్పారు. ఫార్మల్ డ్రెస్‌లు ధరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ కచ్చితంగా ఆఫీస్‌లోనే ఉండాలని హెచ్చరించారు. ఆఫీస్‌లలో వర్క్ కల్చర్‌ను మార్చే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు జిల్లా మెజిస్ట్రేట్ స్పష్టం చేశారు. అంతే కాదు. ఈ రూల్‌ని పాటిస్తున్నారా లేదా అని తెలుసుకోడానికి ఆకస్మిక తనిఖీలు కూడా చేపడతామని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షిస్తానని తెలిపారు. ఈ నిబంధనల్ని ప్రతి ఒక్క ఉద్యోగి పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు వేస్తామని తేల్చి చెప్పారు. బిబార్‌లో ఈ తరహా డ్రెస్ కోడ్ పెట్టడం ఇప్పుడే తొలిసారి కాదు. గతంలోనూ ప్రభుత్వం ఇలాంటి ఆదేశాలే ఇచ్చింది. సెక్రటేరియట్‌లోని ఉద్యోగులంతా సాధారణ దుస్తుల్లోనే రావాలని తేల్చి చెప్పింది. జీన్స్ , టీ షర్ట్‌లు ధరించకూడదని వెల్లడించింది. అంతకు ముందు మహారాష్ట్ర ప్రభుత్వం కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. సెక్రటేరియట్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులూ జీన్స్, టీషర్ట్ వేసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. 2021లో సీబీఐ డైరెక్టర్ సుబోధ్ కుమార్ జైస్వాల్ కీలక ఆదేశాలిచ్చారు. ఏజెన్సీకి చెందిన ఉద్యోగులందరూ ఫార్మల్ డ్రెస్‌లోనే ఉండాలని చెప్పారు. స్పోర్ట్స్ షూ కూడా వాడొద్దని ఆదేశించారు

## కర్ణాటక ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా డీకే అరుణ

**హైదరాబాద్**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. మొత్తం 40 మందికి ఈ లిస్ట్‌లో చోటు కల్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీ, ధర్మేంద్ర ప్రధాన్, మన్సూక్ మాండవీయ, భగవంత్ ఖూబా, ముఖ్యమంత్రులు బస్వరాజ్ బొమ్మై, యోగీ ఆదిత్యనాథ్ సింగ్, హిమంతబిశ్వ శర్మ, శివరాజ్ సింగ్ చౌహాన్, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఉన్నారు. ఈ జాబితాలో తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైకి చోటు కల్పించారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రం నుంచి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు స్టార్ క్యాంపెయినర్ జాబితాలో చోటు కల్పించారు. ఇప్పటికే డీకే అరుణ కర్ణాటక సహ ఇన్ చార్జీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి జోరుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. కొద్దిరోజులుగా పూర్తిగా కర్ణాటకకేలోనే ఉంటున్నారు. ఇక స్టార్ క్యాంపెయినర్లలో పేర్కొన్న వారంతా మే 10 జరగబోయే ఎన్నికల కోసం కాషాయ పార్టీ తరపున ప్రచారంలో పాల్గొననున్నారు. డీకే అరుణ స్టార్ క్యాంపెనర్‌గా ఉండగా మిగతా తెలంగాణ నేతలు కూడా పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొననున్నారు. మే 10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా 8వ తేదీ సాయంత్రం ప్రచారానికి తెరపడనుంది. కనీసం రెండు వారాల పాటు తెలంగాణ నేతలు కర్ణాటకలో మకాం వేసే అవకాశం ఉంది. భారతీయ జనతా పార్టీకి కర్ణాటక ఎన్నికలు అత్యంత కీలకం. అక్కడ అధికారాన్ని నిలబెట్టుకుంటే ఆ తర్వాత టార్గెట్ తెలంగాణ అవుతుంది. అక్కడ అధికారాన్ని పోగొట్టుకుంటే... మొదటికే మోసం వస్తుంది. అందుకే తెలంగాణ నేతలు కూడా కర్ణాటకలో గెలవడానికి తమ వంతు ప్రచార సాయం చేయడానికి రంగం సిద్ధం చేసుకున్నారు.కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బలగం కర్ణాటకలో ప్రచారం చేయనుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీలు అర్వింద్, సోయం బాపురావు సహా కర్ణాటకలో కొంత మందిపై అయినా కనీస మాత్రం ప్రభావం చూపగల నేతలు ఎవరైనా ఉంటే వారందర్నీ లిస్టవుట్ చేసుకున్నారు. చివరికి హైదరాబాద్ నగరానికి చెందిన కార్పోరేటర్లు కర్ణాటక ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నట్లుగా చెబుతున్నారు. చిన్న పాటి సభలు. సమావేశాలతో పాటు ఇంటింటి ప్రచారం కూడా నిర్వహించే అవకాశం ఉంది. డీకే అరుణ నేరుగా కర్ణాటక రాష్ట్ర బీజేపీ నేతలతో కలిసి పని చేయనున్నారు.

# పేపర్ లీక్ వ్యవహారం, లావాదేవీలపై ప్రధాన నిందితులను ప్రశ్నించిన ఈడీ

**హైదరాబాద్**

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో జరిగిన ఆర్థిక లావాదేవీల మూలాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దృష్టిపెట్టింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డిని ఏప్రిల్ 17న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈడీ ప్రశ్నించింది. ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్లు సుమిత్ గోయల్, దేవేందర్‌సింగ్‌ల నేతృత్వంలోని నలుగురు సభ్యుల బృందం మొదట ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డిని చెంచల్‌గూడ జైల్లో వేర్వేరుగా ప్రశ్నించారు. మధ్యాహ్నం తర్వాత ఇద్దరినీ కలిపి కూడా కొన్ని అంశాలపై ప్రశ్నించినట్లు తెలిసింది. టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలోని కాన్ఫిడెన్షియల్ సెక్షన్ నుంచి ప్రశ్నపత్రాలు కొట్టేశాక ఏయే పేపర్లను ఎవరికి చేరవేశారు? ఎంత మొత్తానికి వారితో బేరం కుదుర్చుకున్నారు అన్న విషయాలపై విచారణలో సేకరించిన వివరాల ఆధారంగా ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డిల బ్యాంకు స్టేట్‌మెంట్లను ముందుపెట్టి ప్రశ్నించినట్లు తెలిసింది. పేపర్ల లీకేజీ సొమ్ము మొత్తం రూ.50 లక్షల మేర బేరసారాలు జరిగినట్లు సిట్ ఇప్పటికే గుర్తించిన నేపథ్యంలో ఆ మేరకు ఎంతెంత డబ్బు ఎవరెవరి ద్వారా సేకరించారన్న అంశాలపైనా ప్రశ్నించినట్లు సమాచారం. ప్రవీణ్‌కుమార్ ఇంట్లో జరిపిన సోదాల్లో లభ్యమైన రూ.4 లక్షలు, రాజశేఖర్‌రెడ్డి గత ఆరు నెలలుగా ఖర్చు చేసిన డబ్బు, ఆ సొమ్ముకు మూలం, అతను తిరిగిన ప్రాంతాలు వంటి అంశాలపైనే ప్రధానంగా విచారణ కొనసాగినట్లు తెలిసింది. ఇప్పటికే ఈ కేసులో కాన్ఫిడెన్షియల్ సెక్షన్ అధికారి శంకరలక్షి?మ, మరో అధికారి సత్యనారాయణల నుంచి వివరాలు సేకరించిన ఈడీ అధికారులు... ప్రస్తుతం ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డిల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా మరికొందరిని సైతం కస్టడీకి కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి ఈడీ కస్టడీ ఏప్రిల్ 18తో ముగిసింది. ఈ కేసులో ఇంతవరకు 18 మంది నిందితులను గుర్తించి.. 17 మందిని ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు శంకరలక్ష్మి డైరీని స్వాధీనం చేసుకొని పరిశీలించిన సిట్ అధికారులు దానిలో ఎక్కడా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ రాసినట్లు ఆధారాల్లేవని నిర్ధారణకు వచ్చారు. సిట్ పోలీసులు, ఈడీ అధికారుల విచారణలోనూ శంకరలక్ష్మి ఇదే విషయాన్ని చెప్పారని సమాచారం. ముగ్గురు ఒకే విధమైన సమాధానం ఇవ్వడం, డైరీలో యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ వివరాలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ కేసులో పెద్ద తలకాయల ప్రమేయం ఉండే అవకాశమూ లేకపోలేదు. మరోవైపు ప్రశ్నపత్రాల కొనుగోలు వ్యవహారంలో మరికొందరు ఉన్నట్లు గుర్తించి అనుమానితుల జాబితాను సిట్ రూపొందించినట్లు తెలుస్తోంది. వారిలో ఇద్దరు గ్రూప్-1, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డీఏవో) పరీక్ష రాసినట్లు నిర్ధారణకు వచ్చారు. ఆ ఇద్దరికీ ప్రశ్నపత్రాల లీకేజీతో సంబంధాలున్నాయా? లేదా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

## భక్తిశ్రద్ధలతో షబే ఖదర్ ప్రత్యేక ఫాతిహాలు

**కౌతాళం**



రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్ష ఉంటూ ప్రతిరోజు ఐదు పుటలు నమాజు చేస్తూ భగవంతుని సన్మార్గంలో నడిచే ముస్లిం సోదరులకు జామియా మస్జిద్ హుస్సేన్ వలి ధన్యవాదాలు తెలిపారు. రంజాన్ మాసంలో అతి ముఖ్యమైన నమాజు తరావీహ్ నమాజు అని ప్రతి ఒక్కరూ తరావీహ్ నమాజులు నెలపాటు ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ రంజాన్ మాసంలో 21 ,23, 25 ,27, 29, అతి ముఖ్యమైన రాత్రులు అని ఈ రాత్రులు వెయ్యి నెలల కంటే అతి ముఖ్యమైన రోజు అని తెలిపారు. భగవంతుడు ఉదయం ఉపవాసం ఉంటూ రాత్రి భగవంతుని ధ్యానం చేసేవారని సోదరులు దేవుని సన్మార్గంలో నడవాలని 5 పుటలు నమాజు చేయాలని పండుగ సందర్భంగా బిడవారికి దాన ధర్మాలు చేయాలని సూచించారు. ఉపవాసం అంటే బిడవారిలో ఆకలిని పంచుకోవడం ఆకలి విలువ తెలుస్తోంది అని మౌలి సాహెబ్ ఉషేన్ వలి తెలిపారు. గురువారం సతమి రోజు శుభ సందర్భంగా మౌలా సాహెబ్ లకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం మసీదులో ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. అనంతరం జిలేబి స్వీట్లు ను ముస్లిం సోదరులు లకు పంచారు. మసీదు ఇన్ ఛార్జ్ ముత్తాలి మొహమ్మద్ దనీఫ్ మసీదు ను రంగులతో విద్యుత్ దీపాలు తో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, ఉన్నారు.

# ప్రతి సచివాలయానికి 20 లక్షలు మంజూరు

**గూడూరు**

అభివృద్ధి పనుల కొరకు ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఈ నిధులతో అనేక అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు.
గూడూరు పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమంలో 100 సచివాలయాల పరిధిలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నామని ప్రభుత్వం ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు 400 పైచిలుకు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని వాటిల్లో 300 పైగా పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు చర్చిల నిర్మాణానికి నియోజకవర్గానికి కోటి రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని నియోజకవర్గంలో 8 నూతన చర్చిల నిర్మాణానికి కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని వెల్లడించారు చిల్లకూరు మండలంలో సిలికా త్రవకాలతో నష్టపోతున్నామని రైతులు తమ దృష్టికి తెలియజేశారని వీటిపై కలెక్టర్ తో చర్చించామని త్వరలో ఒక కమిటీ సభ్యులు ను పంపిస్తారని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు ,బత్తిని విజయ్ కుమార్ ,మురళి ,అజీజ్ ,తదితరులు పాల్గొన్నారు

## జూన్ 13న న్యూయార్క్ ట్రిబెకా ఫెస్టివల్‌లో ఆదిపురుష్ వరల్డ్ ప్రీమియర్..



మాగ్నమ్ ఓపస్ ఆదిపురుష్ కొన్ని నెలల్లో విడుదల కానుంది. జాతీయ అవార్డు గెలుచుకున్న దర్శకుడు ఓం రౌత్ భారతీయ చరిత్ర, సంస్కృతిలో గొప్ప ఇతిహాసం, రామాయణ వర్ణనను చూడటానికి ప్రేక్షకులు చాలా ఉత్సాహంగా ఉన్నారు. భూషణ్ కుమార్ నిర్మించిన ఈ బృందం ఇప్పుడు భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనాన్ని భారతీయ దయాస్పోరా మాత్రమే కాకుండా ప్రపంచం చూస్తుందని ప్రకటించింది. జూన్ 7-18 వరకు జరిగే ట్రిబెకా ఫెస్టివల్‌లో జూన్ 13న న్యూయార్క్‌లో ఈ చిత్రం వరల్డ్ ప్రీమియర్ ప్రదర్శించబడుతుంది. ఈ సినిమా జూన్ 16న ఇండియాతో పాటు ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ట్రిబెకా ఫెస్టివల్ కోసం లైనప్ ప్రకటించబడింది. జ్యూరీ వరల్డ్ ప్రీమియర్ కోసం ఆదిపురుష్‌ని ఎంపిక చేసింది. 2001లో రాబర్ట్ డి నీరో, జేన్ రోసెంతల్ మరియు క్రెయిగ్ హాట్‌కాఫ్‌లచే స్థాపించబడిన ాఐచీ ద్వారా సమర్పించబడిన ట్రిబెకా ఫెస్టివల్, కళాకారులు, విభిన్న ప్రేక్షకులను ఒకచోట చేర్చి అన్ని రకాల కథలను పంచుకుంటారు. ట్రిబెకా ఫిలిం ఫెస్టివల్ సృజనాత్మక, వినోదానికి పర్యాయపదంగా ఉంది. విజువల్ ఫీస్ట్‌గా రాబోతోన్న ఆదిపురుష్ 3ఆ ఫార్మాట్‌లో “మిడ్‌నైట్ ఆఫరింగ్”గా ఫెస్టివల్‌లో ప్రదర్శించబడుతుంది.

ఈ అద్భుతమైన ఫీట్ డైరెక్టర్ గురించి ఓం రౌత్ మాట్లాడుతూ “ఆదిపురుష్ సినిమా కాదు, ఇది ఒక ఎమోషన్, సెంటిమెంట్. ఇది భారతదేశ స్ఫూర్తితో ప్రతిధ్వనించే కథ. ఒక విద్యార్థిగా నేను ఎప్పుడూ ఉండాలని కోరుకునే ప్రపంచంలోని ప్రతిష్టాత్మక చలన చిత్రోత్సవాలలో ఒకటైన ట్రెబెకా జ్యూరీ ఆదిపురుష్‌ని ఎంపిక చేసిందని తెలుసుకున్నప్పుడు.. ట్రిబెకా ఫెస్టివల్‌లోని ఈ ప్రీమియర్ నిజంగా నాతో పాటు మొత్తం బృందానికి సంతోషకరమైన మూమెంట్. ఎందుకంటే మన సంస్కృతిలో బాగా పాతుకుపోయిన కథను ప్రపంచ వేదికపై ప్రదర్శించబోతున్నారు. ప్రపంచ ప్రీమియర్‌లో ప్రేక్షకుల స్పందన చూసి మేము నిజంగా థ్రిల్‌గా ఫీల్ అవుతాం అన్నారు.

ం-సిరీస్ నుండి భూషణ్ కుమార్ మాట్లాడుతూ.. “భారతీయ సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడం మనందరికీ నిజంగా గర్వకారణం. ట్రిబెకా ఫెస్టివల్ అనేది ప్రపంచంలోని అత్యంత ప్రశంసలు పొందిన ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటి. ఈ సినిమా కోసం మేమంతా ఎంతో ప్రేమతో పని చేశాం. ఆదిపురుష్ అందరికీ విజువల్ ట్రీట్‌గా ఉండబోతోంది. ఇది ప్రపంచ ప్రేక్షకులను మంత్రముగ్దులను చేస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను.. “ అన్నారు.

నటుడు ప్రభాస్ మాట్లాడుతూ.. ”న్యూయార్క్‌లోని ట్రిబెకా ఫెస్టివల్‌లో ఆదిపురుష్ వరల్డ్ ప్రీమియర్‌ను ప్రదర్శించడం నాకు గర్వకారణం. మన దేశం యొక్క నైతికతకు అద్దం పట్టే ప్రాజెక్ట్‌లో భాగం కావడం ఒక అదృష్టం. మన భారతీయ చిత్రాలను చూడటం, ముఖ్యంగా ఆదిపురుష్, ప్రపంచ స్థాయికి చేరుకోవడం నాకు నటుడిగానే కాకుండా భారతీయుడిగా కూడా చాలా గర్వంగా ఉంది. ట్రిబెకాలో ప్రేక్షకుల స్పందన కోసం నేను ఎదురు చూస్తున్నాను.”అన్నారు.

ఆదిపురుష్ లో ప్రభాస్, కృతి సనన్, సైఫ్ అలీఖాన్, సన్నీ సింగ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓం రౌత్ దర్శకత్వం వహించారు. ం-సిరీస్‌కి చెందిన భూషణ్ కుమార్ & క్రిషన్ కుమార్, ఓం రౌత్, ప్రసాద సుతారియా, రెట్రోఫిల్స్ రాజేష్ నాయర్ తో పాటు యు.వి క్రియేషన్స్ ప్రమోద్, వంశీ నిర్మించారు. ఆదిపురుష్ జూన్ 16, 2023న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది.

## పృథ్వి ఆవిష్కరించిన “అభిలాష” ట్రైలర్



మనిషి చైతన్యానికే కాదు సమాజ చైతన్యానికి, అభివృద్ధికి విద్య ఎంతగానో దోహదం చేస్తుంది. అలాంటి విద్య ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ, “అభిలాష”.సినిమాను తెరకెక్కించారు. అమర్ దీప్ హీరోగా, అశ్విని రెడ్డి హీరోయిన్ గా నటించిన ఈ సినిమాకు శివప్రసాద్ చలువాది దర్శకుడు. శ్రీ హరిహర ధీర మూవీమేకర్స్ పతాకంపై సి.హెచ్. శిరీష నిర్మించిన ఈ సినిమా ట్రైలర్ హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన కార్యక్రమంలో విడుదలైంది. ట్రైలర్ ను ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రముఖ హాస్య నటుడు పృథ్వి విడుదల చేశారు. సీడీని చిత్ర బృందంతో కలసి పృథ్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ, “చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడాలు లేవు. ఏది ఆడితే అదే పెద్ద సినిమా. ట్రైలర్ చాలా బావుంది. ఓ మంచి పాయింట్ తో ఈ సినిమాను తీయడం సంతోషం. చిత్ర బృదం కష్టానికి తగిన మంచి ఫలితం వస్తుందని, రావాలని కోరుకుంటున్నాను. “ఆర్ ఆర్ ఆర్” సినిమాకు ఆస్కార్ రావడంతో తెలుగు సినిమా ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రస్ఫుటమైంది” అని అన్నారు. చిత్ర దర్శకుడు శివప్రసాద్ చలువాది మాట్లాడుతూ, “వల్గారిటీకి తావులేకుండా నవరసాల్లోని అన్ని అంశాలను మేళవించి ఈ సినిమాను తీశాం. విద్యకు ఉన్న ప్రాధాన్యాన్ని సందేశాత్మకంగా ఇందులో చూపించాం. 1983లో వచ్చిన చిరంజీవి గారి అభిలాష చిత్రానికి, ఈ సినిమాకు కదా పరంగా ఎలాంటి సంబంధం లేదు. ఆ చిత్రంలో ఉరి రద్దు చేయాలని చూపిస్తే, ఇందులో చదువు వద్దన్న విలన్ ను ఎలా ఎదుర్కోవడం జరిగిందన్న అంశాన్ని చూపించాం” అని చెప్పారు.

చిత్ర నిర్మాత సి.హెచ్. శిరీష మాట్లాడుతూ, పాత్రలకు సరిపోయే మంచి ఆర్టిస్టులను ఎంపికచేసుకుని మరీ ఈ చిత్రాన్ని తీశామని పేర్కొనగాల సీనియర్ నటులు అశోక్ కుమార్, సమ్మెట గాంధీ మాట్లాడుతూ, ఇటీవల వచ్చిన బలగం సినిమా కోవలో ఈ చిత్రం కూడా విజయవంతం అవుతుందని అన్నారు. హీరో అమర్ దీప్, హీరోయిన్ అశ్విని రెడ్డి తమ కెరీర్ కు ఈ సినిమా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నటీనటులు బెల్లంకొండ వెంకట్, ఐడ్రీం అంజలి, జబర్దస్త్ రాజమౌళి, సంగీత దర్శకుడు ఎం.ఎం.కుమార్, ఫైట్ మాస్టర్ నభా, గీత రచయిత తిరుపతి, స్క్రీన్ ప్లే రచయిత పాండు చరణ్, ఇంకా సహనిర్మాత వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ సరసన కథానాయికగా ప్రియాంక మోహన్



ఆస్కార్ విజేత అయిన ‘ఆర్ఆర్ఆర్’ చిత్రాన్ని నిర్మించిన డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మాణంలో ఒక భారీ యాక్షన్ డ్రామా కోసం యువ ప్రతిభావంతుడు, దర్శకుడు సుజీత్ తో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జత కట్టారు. ఈ సినిమా మొదటి షెడ్యూల్ ఏప్రిల్ 15 న ముంబైలో ప్రారంభమైంది. కథానాయకుడు పవన్ కళ్యాణ్ ఈ వారం ప్రారంభంలోనే ఈ సినిమా సెట్స్ లో అడుగుపెట్టి అభిమానుల్లో ఉత్సాహం నింపారు. అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ, ఈ రోజు మేకర్స్ ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికరమైన అప్‌డేట్‌తో మన ముందుకు వచ్చారు.

’డాక్టర్’, ‘డాన్’, ‘గ్యాంగ్ లీడర్’, ‘శ్రీకారం’ వంటి చిత్రాల్లో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియాంక మోహన్ ఈ సినిమాలో కథానాయికగా ఎంపికైంది. ఈ నటి సోషల్ మీడియాలో విపరీతమైన అభిమానుల ఫాలోయింగ్‌ను కలిగి ఉంది. ఆమె తన రూపం, శైలితో ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైంది. పవన్ కళ్యాణ్, ప్రియాంక మోహన్ జంటను తెరపై చూడాలని సినీ ప్రియులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూసున్నారు.

ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం యొక్క మొదటి షెడ్యూల్ ముంబై మరియు పరిసర ప్రాంతాలలో జరుగుతోంది. ఈ నెలాఖరు వరకు జరగనున్న ఈ షెడ్యూల్ లో ప్రధాన తారాగణంపై యాక్షన్ సన్నివేశాలతో పాటు పలు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. దర్శకుడు సుజీత్ ఎక్కడా రాజీపడకుండా అద్భుతమైన యాక్షన్ చిత్రాన్ని అందించడానికి కృషి చేస్తున్నారు.

అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి రవి కె చంద్రన్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తుండగా, ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలు త్వరలో తెలియజేయనున్నారు.




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950